## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం







JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:276 | గురువారం 08-05-2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం




- సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ
- అసతయ ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్

'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు.

ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్,హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.

పేజీ 2లో

## భారత సైన్యం ప్రదర్శించిన సైనిక పాటవానికి భారతీయుడిగా గర్వపడుతున్నా : కేసీఆర్




హైదరాబాద్ : భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవానికి ఒక భారతీయుడుగా తాను గర్వపడుతున్నాని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏరూపంలో ఉన్నా.. ఏ దేశంలో వున్నా.. ప్రపంచ మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేదికాదు. ఉగ్రవాదం అంతం కావాల్సిందే అని కేసీఆర్ స్పష్టం చేశారు.
ఈ విషయంలో పాజిటివ్‌గా ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకమై, ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి సామరస్యాలు నెలకొంటాయి. భారత సైన్యం ఎంత విరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా వుండి దేశరక్షణలో మేమెవరికి తీసిపోము అన్నట్టుగా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

## భారత సైన్యానికి సెల్యూట్.. జైహింద్ : కేటీఆర్



పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం మిస్సైళ్లతో మెరుపు దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై మెరుపు దాడులు చేసిన భారత సైన్యానికి సెల్యూల్ చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. తీవ్రవాద శిబిరాలను పూర్తిగా తుడిచిపెట్టే ప్రక్రియలో వారికి మరింత బలం చేకూరాలి ప్రతి ఒక్కరం భారత సైన్యానికి అండగా ఉందాం అని అన్నారు. చివరగా జైహింద్ అని కేటీఆర్ పేర్కొన్నారు.

## సెలవుల్లో ఉన్న సిబ్బందిని వెనక్కి రప్పించండి: అమిత్ షా ఆదేశాలు



2 లో

**భారత్-పాక్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో అమిత్ షా కీలక ఆదేశాలు జారీ చేశారు.**

పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిపై భారత బలగాలు దీటుగా స్పందించాయి. 'ఆపరేషన్ సిందూర్ ' పేరిట తొమ్మిది ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడ్డారు.

# ఆపరేషన్ సిందూర్



## తాజా పరిణామాల నేపథ్యంలో సిఎం సమీక్ష

ఆపరేషన్ సిందూర్ అనంతర పరిణామాలు, సివిల్ డిఫెన్స్ కార్యాచరణపై ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజధాని అమరావతిలో సమీక్ష నిర్వహించారు. నేవీ, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ అధికారులతో బాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఈ సమావేశంలో పాల్గొన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్, వైద్య ఆరోగ్య, పర్యాటక, దేవదాయ, రోడ్లు భవనాల శాఖ ఉన్నతాధికారులు కూడా సమావేశానికి హాజరయ్యారు. ఇక, ఆన్ లైన్ విధానంలో ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, రైల్వే, ఇండియన్ ఆర్మీ, నావీ, ఎయిర్ పోర్స్, సిఐఎస్ఎఫ్ అధికారులు రివ్యూకు హాజరయ్యారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, సన్నద్ధతపై చర్చించారు. మాక్ డ్రిల్స్ నిర్వహణ, పరిస్థితులపై ప్రజలకు అవగాహణ కల్పించడం పై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఊహించని ఘటనలు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలను అప్రమత్తం చేయడం వంటి అంశాలపై ఈ సమావేశంలో సమీక్ష జరిపారు.



## భారత్ గతంలో ఎన్నడూ చేయనట్లు.. 'ఆపరేషన్ సిందూర్'

- భారత్ గతంలో జరిపిన సర్జికల్ స్ట్రైక్స్ కంటే భిన్నంగా ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది. అత్యున్నత స్థాయి టెక్నాలజీని వాడింది.

2 లో

## మోదీ ఫస్ట్ రియాక్షన్ ఇదే

- ఆపరేషన్ సిందూర్‌తో పాక్ భూభాగంలో మన బలగాలు విజయవంతంగా దాడులు చేపట్టాయి. ఈ పరిణామాలపై మోదీ స్పందించారు.




2 లో

## ఇండిగో కీలక ప్రకటన..

## 10 వరకు 165 విమాన సర్వీసుల రద్దు

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఇండిగో పలు విమానాలను రద్దు చేసింది. దేశవ్యాప్తంగా పలు ఎయిర్‌పోర్టుల్లోనూ కార్యకలాపాలు నిలిచిపోయాయి.
దిల్లీ: పహల్గాం ఉగ్రదాడికి భారత్ గట్టిగా ప్రతీకారం తీర్చుకుంది. 'ఆపరేషన్ సిందూర్ ' పేరుతో పాకిస్థాన్, పీఓకేలోని 9 ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులకు పాల్పడింది.



2 లో

# సంపాదకీయం

## పాకిస్థాన్‌కు గుణపాఠం ఎలా

భారత్, పాకిస్థాన్‌ల మధ్య మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఈ సారి భారతదేశం నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తోందని, పాకిస్థాన్‌కు గట్టి బుద్ధి చెప్పి తీరుతుందనే విషయమై స్పష్టమైన సంకేతాలు లభిస్తున్నాయి. దేశ విభజన కాలం నుంచీ పాకిస్థాన్ భారతదేశం పట్ల ఎన్నో దురాగతాలకు పాల్పడింది. మరెన్నోసార్లు భారత్ చేతుల్లో దెబ్బతిన్నది. అయినా ఆ దేశం వైఖరి మారడం లేదు. మత రాజ్యంగా మారడమే పాకిస్థాన్‌కు ప్రాణాంతకంగా మారుతోందా? ఆ దేశ పాలకులు తొలినాటి నుంచీ అనుసరిస్తున్న విధానాలు ఏ గుణపాఠాలు నేర్పుతున్నాయి?

'నీవు కనుక నా స్నేహితుడువి కాకపోతే ఈ పాటికి నేను నిన్ను చంపేసి ఉండేవాడిని..' అని ఒక సాయంత్రం ప్రముఖ ఉర్దూ రచయిత సాదత్ హసన్ మంటోతో ఒక హిందూ మిత్రుడు యథాలాపంగా అన్నాడట. దేశ విభజన సమయంలో భారతదేశంలోనే ఉండిపోవాలని నిర్ణయించిన మంటో ఆ మరుసటి రోజే పాకిస్థాన్ వెళ్లిపోయారు. అక్కడ కూడా పెచ్చరిల్లుతున్న ఉన్మాద పరిస్థితులను, అసహనాన్ని చూసి ఆయన తట్టుకోలేకపోయారు. దేశ విభజనను తీవ్రంగా వ్యతిరేకించిన సాదత్ హసన్ మంటో ఈ విభజనను ఒక బీభత్స విషాదంగా, రాజకీయ సామాజిక ఉన్మాదంగా అభివర్ణించారు. ఈ అర్థరహిత మతోన్మాదాన్ని ఆయన ప్రతీకగా తీసుకుని 'తోబాటేక్ సింగ్' అనే కథను రచించారు. దేశ విభజన వల్ల జరిగిన దుష్పరిణామాలను వివరిస్తూ ఆర్ఎస్ఎస్ మేధావి రాంమాధవ్ కూడా తన పుస్తకం '%ఉష్ట్రవ ఎఅఅఎబ్ఝు ౢఝుతీఝుఎఅస్త్రవ%'లో సాదత్ హసన్ మంటో రచనలను ఉటంకించారు. పాకిస్థాన్ ఒక స్వీయ విచ్ఛిన్నకర శక్తిగా మారే పరిణామం గురించి మంటో ఆనాడే ఊహించారు. 'మీరు పాకిస్థాన్‌కు సైనిక సహాయం చేస్తున్నారంటే మా ముల్లాలను సాయుధం చేస్తున్నారన్నమాట' అని ఆయన 1950లలో 'లెటర్స్ టు అంకుల్ శామ్' పేరిట వరుసగా రాసిన వ్యాసాల్లో వ్యాఖ్యానించారు. సంగీతం, కళలు, సాహిత్యం కవిత్వంపై నిషేధం విధించే రోజులు వస్తాయని ఆయన 'అల్లా దయతో' అన్న శీర్షికతో రాసిన వ్యాసంలో ఆనాడే ఊహించారు. 'మా నాన్న ఊహించినట్లే పాకిస్థాన్‌లో అసహనం తీవ్రంగా పెచ్చరిల్లిపోయింది.. ఎందరో ప్రచురణ కర్తలు, జర్నలిస్టులను మతోన్మాదులు హత్య చేశారు..' అని మంటో కుమార్తె నస్రత్ వాపోయారు.

'ఇస్లామిస్టులు వేరు, ముస్లింలు వేరు..' అని ప్రముఖ రచయిత %ఝుతీవఎ ఖీఝుష్ట్ర% లాతారిక్ ఫతే తన '%జష్ట్రఝుంఅస్త్ర ఖ వీఅతీఝుస్త్రవ : ఎష్ట్రవ్ తీఝుస్త్రఅఎ ×శ్రీశ్రీబంఅశీఅ శీట ఖఅ ×ంశ్రీఖఎఅఎ ర్ఘ్వ%' పుస్తకంలో రాశారు. ఇస్లామిస్టులు మతరాజ్యాన్ని కోరుకుంటే, ముస్లింలు ఆధ్యాత్మికతను కోరుకుంటారని ఆయన పేర్కొన్నారు. ముస్లింలు ప్రపంచవ్యాప్తంగా వలస పాలనలో కునారిల్లుతున్న పరిస్థితుల్లో ప్రభవించిన పాకిస్థాన్ ముస్లిం ఉదారవాదులకు, వారిలో ఉన్న సూఫీ తత్వానికి, ప్రజాస్వామ్యానికి, బహుళ మతస్తులకు వేదికగా మారుతుందని అనేక మంది కలలు కన్నారు. అయితే విషాదకరంగా ఆ దేశం ఒక మత రాజ్యంగా మారిపోయింది. భారత్ నడిచిన దారిలో సాగలేదు. భవిష్యత్తులో హిందువులు హిందువులుగా, ముస్లింలు ముస్లింలుగా ఉండరని, మతం వారి వ్యక్తిగత విశ్వాసంగానే ఉన్నప్పటికీ వారు ఈ దేశ పౌరులుగా ఉండిపోతారని ప్రకటించిన పాకిస్థాన్ వ్యవస్థాపకుడు జిన్నా ఆ తర్వాత తన మాటలకు కట్టుబడకుండా తన దేశాన్ని మత రాజ్యంగా మార్చారు. దళితుల రాజకీయ హక్కులకోసం పోరాడుతూ జిన్నాకు సన్నిహితుడైన జోగేంద్రనాథ్ మండల్ దేశ విభజన తర్వాత పాకిస్థాన్ తొలి న్యాయ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1948లో భారత పాక్ యుద్ధం, మత కల్లోలాల తర్వాత ఆయనకు కీలకమైన ఫైళ్లు ఇవ్వడం నిరాకరించారు. ఇస్లాంను పాకిస్థాన్ అధికార మతంగా ఆ దేశ తొలి ప్రధాని లియాఖత్ అలీఖాన్ ప్రకటించిన తర్వాత మండల్‌పై దూషణలు, దాడులు పెరిగిపోయాయి. 1950 అక్టోబర్‌లో జోగేంద్రనాథ్ మండల్ కలకత్తాకు పారిపోయి రావాల్సి వచ్చింది. పాకిస్థాన్‌లో మైనారిటీలపై జరుగుతున్న దాడులను ఆయన తన రాజీనామా లేఖలో ప్రస్తావించారు.

1965లో దేశాధ్యక్ష పదవిని నిలబెట్టుకునేందుకు ఎన్నికలను రిగ్ చేసి గెలిచిన అయూబ్ ఖాన్ తనపై ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొనేందుకు 'ఆపరేషన్ జిబ్రాల్టర్' పేరిట వేలాది పాక్ సైనికులను సివిల్ దుస్తులతో కశ్మీర్‌లోకి పంపారు. ఆపరేషన్ జిబ్రాల్టర్ మాత్రమే కాదు, భారత సరఫరాలను అడ్డుకునేందుకు జమ్మూ%-%కశ్మీర్‌లో అఖ్నూర్ వంతెనను స్వాధీనం చేసుకునే లక్ష్యంతో నిర్వహించిన ఆపరేషన్ గ్రాండ్ స్లామ్ కూడా విఫలమైంది. అయినప్పటికీ ఆయనను విమర్శించిన వారిని దేశ ద్రోహులుగా చిత్రించారు. పాకిస్థాన్ సంరక్షకుడుగా సుప్రసిద్ధుడైన అయూబ్ ఖాన్ మరో దశాబ్దం పాటు అధికారంలో కొనసాగగలరని చాలా మంది భావించారు. నాలుగేళ్లలోనే ప్రజాగ్రహం ఆయనకు వ్యతిరేకంగా పెల్లుబికింది. లక్షమందిని నిర్బంధించినా, వందల మందిని హతమార్చినా ఆయన గద్దె దిగాల్సి వచ్చింది. 50లక్షల మంది కశ్మీరీలకోసం పది కోట్ల మంది పాకిస్థానీయుల ప్రాణాలను పణంగా పెట్టలేమని ఆయన చెంపలేసుకున్నారు.

కశ్మీర్‌తో భారత్‌కు పురాతన కాలం నుంచీ ఉన్న అవినాభావ సంబంధం గురించి తెలిసినా పాకిస్తాన్ పాలకులు తమ మనుగడకోసం, రాజకీయాలకోసం మతాన్ని, కశ్మీర్‌ను ఉపయోగించుకుంటూనే ఉన్నారు. భారతదేశాన్ని శత్రువుగా, ముస్లింల వ్యతిరేకిగా చిత్రిస్తూ పబ్బం గడుపుకుంటూనే ఉన్నారు. పాకిస్థాన్‌లో పనిచేసిన అనేకమంది విదేశీ జర్నలిస్టులు ఈ వాస్తవాన్ని తమ వ్యాసాల్లో, పుస్తకాల్లో చిత్రించారు. కశ్మీర్ అనేది పాక్ వ్యూహాత్మక సంస్కృతిపై ఆధిపత్యం చలాయిస్తోందని 'ద టైమ్స్' విలేఖరి అనాటో లెవియన్ తన పుస్తకం 'పాకిస్తాన్%-% ఏ హార్డ్ కంట్రీ'లో వ్యాఖ్యానించారు. ఇదే పాకిస్థాన్‌కు తీరని నష్టం చేసిందని, దీనివల్ల ఆ దేశం పూర్తిగా విచ్ఛిన్నమయ్యే అవకాశాలు లేకపోలేదని ఆయన పదేళ్ల క్రితమే రాశారు. భారతదేశం తమకు శత్రువని, అది పైకి కనపడినంత బలమైన దేశం కాదని, ఆ దేశంలో లుకలుకల్ని తాము ఉపయోగించుకుంటామని పాక్ సైనికాధికారులు తనకు చెప్పినట్లు ఆయన రాశారు. భారత వ్యతిరేకతే జాతీయ వాదంగా ప్రజల్ని ప్రభావితం చేసేందుకు పాక్ ప్రభుత్వాలు, సైన్యం, ఇంటలిజెన్స్ సంస్థలూ నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయని, ప్రమాదకర ఉగ్రవాద శక్తుల్ని పోషిస్తున్నాయని కూడా ఆయన స్పష్టంగా చెప్పారు. 2011లో ప్రముఖ జర్నలిస్టు కుల్దీప్ నయ్యర్ నేతృత్వంలో శాంతి బృందంలో భాగంగా పాకిస్థాన్‌ను సందర్శించినప్పుడు లాహోర్‌లో ధ్వంసమైన ఒక దేవాలయాన్ని, ముస్లింలు ఆక్రమించిన చరిత్రాత్మక గురుద్వారాను స్వయంగా చూశాను. బహుళమత సంస్కృతిని ధ్వంసం చేసిన పాకిస్థాన్ ఏం సాధించింది?

1971లో బంగ్లాదేశ్ ఆవిర్భావంతో తన జనాభాలో 54 శాతం కోల్పోయి అవమానాల పాలైనా, 1999లో కార్గిల్‌లో చొరబాటుకు పాల్పడి దెబ్బతిన్నా పాకిస్థాన్ పాలకుల మనస్తత్వం మారలేదు. జియా ఉల్ హఖ్ ఏలుబడిలో పాకిస్థాన్‌కు, ఆ దేశంలోని మదర్సాలు ఉగ్రవాదాన్ని పెంచి పోషించేందుకు సహాయపడిన అమెరికా సెప్టెంబర్ 11 దాడుల తర్వాత తన వైఖరిని మార్చుకుంది. ముషారఫ్‌పై ఒత్తిడి చేసి ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతును తగ్గించేందుకు తోడ్పడింది. అబోటాబాద్‌లో అమెరికన్ దళాలు ఒసామాబిన్ లాడెన్‌ను హతమార్చిన తర్వాత పాక్ సైన్యం నైతిక స్థైర్యం కోల్పోయింది. కాబూల్‌లో అమెరికన్ రాయబార కార్యాలయంపై దాడి చేసిన హక్కానీ నెట్‌వర్క్ వెనుక పాక్ సైనికాధికారుల హస్తం ఉన్నదని న్యూయార్క్ టైమ్స్ జర్నలిస్టు కర్లోట్టా గాల్ తన పుస్తకం 'ద రాంగ్ ఎనిమీ'లో రాశారు. పొరుగుదేశాల్లో హింసాత్మక చర్యలను ప్రోత్సహించడం ద్వారా పాకిస్థాన్ తన అంతర్గత భద్రతకే ముప్పు తెచ్చుకుంటుందని, అంతర్జాతీయంగా విశ్వసనీయతను కోల్పోతోందని ఆమె రాశారు. క్రమంగా ఉగ్రవాదంపై పోరులో పాకిస్థాన్ తన మిత్రపక్షం కాలేదని అమెరికా గ్రహించింది. 2001 నుంచి 2003 మధ్య న్యూఢిల్లీలో అమెరికా రాయబారిగా ఉన్న రాబర్ట్ డి బ్లాక్‌వెల్ భారత్‌కు పూర్తి మద్దతునీయాలని సూచించిన తర్వాత అమెరికా విదేశాంగ విధానంలో మార్పు

# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి

సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు- ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి
రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు- సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు- భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ- సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# భారత్ గతంలో ఎన్నడూ చేయనట్లు.. 'ఆపరేషన్ సిందూర్'

మొదటిపేజీ తరువాయి

2019లో బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్స్ సహా గతంలో ఎన్నడూ ఇటువంటి దాడులు చేపట్టలేదు. సాంకేతికపరంగా ఈ ఆపరేషన్ అత్యంత బలమైనది.. ఖర్చుతో కూడుకొన్నది. అంతేకాదు.. ఉగ్రవాదం విషయంలో గతంలో అనుసరించిన వైఖరి పూర్తిగా మారిపోయిందనే బలమైన సంకేతం పాక్‌కు వెళ్లింది.

"భారీ సంఖ్యలో ఉగ్రవాదులను హతమార్చడంతో.. టెర్రరిస్ట్ నెట్‌వర్క్‌లు, వాటి హ్యాండ్లర్లకు తీవ్ర హెచ్చరికలు వెళ్లినట్లైంది. దీంతోపాటు భారత్ అవసరమైతే ముందస్తుగా దాడి చేయగలదని.. పాక్‌లోని ఏ లక్ష్యం తమకు దూరం కాదని చెప్పినట్లైంది. దీంతోపాటు ఉగ్రదాడులకు ప్రతిస్పందించడమంటే కేవలం శక్తినే చూపబోమని.. టెర్రరిస్టుల కార్యకలాపాలు, ఇతర వనరుల పునాదులను పెకలించేస్తామని ఈ దాడులతో పేర్కొంది.

అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించే 24 ఆయుధాలను భారత్ వినియోగించింది. వీటిల్లో క్షిపణులు, బాంబులు, ఆత్మాహుతి డ్రోన్లు ఉన్నాయి. మొత్తం తొమ్మిది ఉగ్రక్యాంప్‌లను ఏకకాలంలో ధ్వంసం చేశాయి. దాదాపు 70 మందికిపైగా ఉగ్రవాదులు మరణించారు. మరో 60 మంది వరకు గాయపడ్డారు.

ఈ దాడి కోసం భారత్ ఇంటెలిజెన్స్ అధికారులు ఉపగ్రహ చిత్రాలను, హ్యూమన్ ఇంటెలిజెన్స్, ఉగ్ర కమ్యూనికేషన్లను విశ్లేషించి.. జైషే మహమ్మద్, లష్కరే వినియోగించే కాంప్లెక్స్‌ను గుర్తించారు. వీటితోపాటు ఆ ఉగ్ర సంస్థల ఆయుధ డిపోలను, బ్రెయిన్ వాషింగ్, స్లీపర్ సెల్ ప్లానింగ్ కేంద్రాలను నిర్ధరించుకొన్నారు. ఇక సరిహద్దులకు అత్యంత సమీపంలో ఉన్న స్థావరాలపై మానవ రహిత విమానాలతో కొన్ని రోజులుగా నిఘా ఉంచారు.

ఆయుధాల ఎంపికలో కూడా అత్యంత కచ్చితత్వంతో లక్ష్యాలు ఛేదించేవాటినే ఎంచుకొన్నారు. స్కాల్ప్ క్రూజ్ మిసైల్, హ్యామర్ గైడెడ్ బాంబులు, ఆత్మాహుతి డ్రోన్లను ఎంచుకొన్నారు. దాదాపు 25 నిమిషాలపాటు జరిగిన ఈ ఆపరేషన్‌లో అంతర్జాతీయ సరిహద్దులకు దాదాపు 100 కిలోమీటర్ల దూరంలోని బవహల్పూర్ జైషే క్యాంప్ సహా పలు స్థావరాలను నేల మట్టం చేసింది. ఇక్కడ పాక్ ఆర్మీ రెజిమెంటల్ సెంటర్ కూడా ఉంది. పాకిస్థాన్‌లో అత్యంత శక్తిమంతమైన పంజాబ్ ప్రావిన్స్‌లోనే నాలుగు టెర్రర్ క్యాంప్‌లను నేలమట్టం చేశారు.

# ఇండిగో కీలక ప్రకటన..

## 10 వరకు 165 విమాన సర్వీసుల రద్దు

మొదటిపేజీ తరువాయి

"గగనతలంపై ఆంక్షల నేపథ్యంలో అమృత్‌సర్, బికనేర్, చండీగఢ్, ధర్మశాల, గ్వాలియర్, జమ్మూ, జోధ్‌పుర్, కిషన్‌గఢ్, లేహ్, రాజ్‌కోట్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల నుంచి మే 10వ తేదీ ఉదయం 5.30 గంటల వరకు 165కి పైగా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నాం" అని ఇండిగో ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రయాణికులు ఎప్పటికప్పుడు అప్‌డేట్‌లను చూసుకోవాలని తెలిపింది. ఆయా విమాన ప్రయాణికులు రీషెడ్యూల్ లేదా టికెట్ క్యాన్సిల్ చేసుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు వెల్లడించింది. ఇందుకు ఎలాంటి అదనపు ఛార్జీలు లేవని, క్యాన్సిల్ చేసుకుంటే పూర్తి రీఫండ్ కూడా ఇస్తామని పేర్కొంది.

అటు ఎయిర్‌ఇండియా కూడా ఇదే విధమైన ప్రకటన చేసింది. మే 10వ తేదీ ఉదయం వరకు శ్రీనగర్, జమ్మూ, లేహ్, జోధ్‌పుర్, అమృత్‌సర్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్, చండీగఢ్ ఎయిర్‌పోర్టులకు తమ విమానాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు వెల్లడించింది. ప్రయాణికులకు వన్‌టైమ్ రీషెడ్యూల్ ఛార్జీల మినహాయింపు కల్పించింది. లేదా పూర్తి రీఫండ్ ఇస్తామని తెలిపింది. స్పైస్‌జెట్, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ ఎయిర్ విమనాలు కూడా రద్దయ్యాయి.

18 విమానాశ్రయాలు మూసివేత..

మరోవైపు, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో బుధవారం ఉదయం నుంచి దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. శ్రీనగర్, లేహ్, అమృత్‌సర్, చండీగఢ్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో రాకపోకలు నిలిచిపోయాయి.

# మోదీ ఫస్ట్ రియాక్షన్ ఇదే



మొదటిపేజీ తరువాయి

పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ స్ట్రైక్స్ గురించి ప్రధాని సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది.

ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధికారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ మాట్లాడారు.

# సెలవుల్లో ఉన్న సిబ్బందిని వెనక్కి రప్పించండి: అమిత్ షా ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి

ఈ దాడి తర్వాత కూడా పాక్ రేంజర్లు విచక్షణారహితంగా కాల్పులు జరుపుతున్నారు. ఈ ఘటనలో పది మంది భారత పౌరులు మృతి చెందగా.. పలువురు గాయపడినట్లు భారత ఆర్మీ వెల్లడించింది. ఈ తరుణంలో కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సెలవులో ఉన్న సిబ్బందిని వెనక్కి రప్పించాలని పారా మిలిటరీ బలగాలకు అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. గత నెలలో విహార యాత్రకు వెళ్లిన పర్యాటకులపై పహల్గాంలో ఉగ్రవాదులు దాడి చేసి 26 మంది ప్రాణాలు తీశారు. అప్పట్నుంచే పాకిస్థాన్‌పై అన్నివైపులా భారత్ ఒత్తిడి తీసుకురావడం ప్రారంభించింది. ఇప్పుడు ఉగ్రస్థావరాలపై భారత సైన్యం దాడి చేయడంతో దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారిపోయింది. ఉగ్రవాదులకు సరైన గుణపాఠం చెప్పారంటూ కేంద్ర ప్రభుత్వాన్ని, భద్రతా బలగాలను ప్రశంసిస్తున్నారు.

# 'ఆపరేషన్ సిందూర్' బ్రీఫింగ్..

# ఎవరీ సోఫియా, వ్యోమికా..?

**● భారత్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న 'ఆపరేషన్ సిందూర్' గురించి జరిగిన మీడియా సమావేశంలో ఇద్దరు మహిళా అధికారులు అందరి దృష్టిని ఆకర్షించారు.**

పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. పాక్, పీఓకేలోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై విజయవంతంగా దాడులు నిర్వహించింది. ఈ మెరుపు దాడులకు సంబంధించిన వివరాలను కేంద్ర రక్షణ, విదేశాంగ శాఖ బ్రీఫింగ్ ఇచ్చింది. భద్రతా బలగాలకు చెందిన ఇద్దరు మహిళలు దాడుల వివరాలు వెల్లడించడం అందరి దృష్టినీ ఆకర్షించింది. ఇంత క్లిష్టమైన ఆపరేషన్ గురించి దేశ ప్రజలకు వెల్లడించిన వారిద్దరే.. కర్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్


### ఎవరీ కర్నల్ సోఫియా ఖురేషి..?

గుజరాత్‌కు చెందిన సోఫియా .. బయోకెమిస్ట్రీలో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆమెకు పీస్ కీపర్‌గా అపార అనుభవం ఉంది. ఐరాసకు చెందిన పీస్ మిషన్‌లో భాగంగా 2006లో కాంగోలో విధులు నిర్వర్తించారు. 2016లో పుణెలో జరిగిన 'ఎక్సర్‌సైజ్ 18' పేరిట భారత ఆర్మీకి చెందిన బృందానికి నాయకత్వం వహించి చరిత్ర సృష్టించారు. అది మల్టీ నేషనల్ మిలిటరీ ఎక్సర్‌సైజ్. దానిలో 18 దేశాలు పాల్గొన్నాయి. అన్ని దేశాలు ఉన్నప్పటికీ.. ఒక్క భారత్ బృందానికి మాత్రమే మహిళ నాయకత్వం వహించడం గమనార్హం. అప్పుడు బలగాలు శాంతి పరిరక్షక కార్యకలాపాలు, మందుపాతర తొలగింపుపై దృష్టిసారించాయి. 1990ల్లో సోఫియా సైన్యంలో చేరారు. ఆర్మీ సిగ్నల్ కార్ప్స్‌కు చెందిన సీజన్డ్ ఆఫీసర్. మూడు దశాబ్దాల ప్రయాణంలో ఆమె రాజీలేని వైఖరి ప్రదర్శించారు. తొలి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ బిపిన్ రావత్ ఆమె పనితీరును ప్రశంసించారు కూడా.

### వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్..

చిన్నప్పుడే పైలట్ కావాలని కలలు కన్నారు వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ . చదువుకునే రోజుల్లో ఎన్‌సీసీలో చేరారు. ఇంజినీరింగ్ విద్యను పూర్తిచేసిన ఆమె.. తన కలకు తగ్గట్టుగా భారత వైమానిక దళంలోని హెలికాప్టర్ పైలట్‌గా వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. డిసెంబర్ 18, 2019న ఫ్లయింగ్ బ్రాంచ్‌లో శాశ్వత కమిషన్ హోదా పొందారు. తన కుటుంబం నుంచి భారత భద్రతా బలగాల్లో చేరిన తొలి వ్యక్తి ఆమే కావడం విశేషం. జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలోని ఎత్తైన ప్రాంతాలతో పాటు అత్యంత సవాలుతో కూడిన ప్రాంతాల్లో చేతక్, చీతా హెలికాప్టర్లను నడిపారు. పలు రెస్క్యూ ఆపరేషన్లలో పాలుపంచుకొన్నారు.

ఈ రోజు జరిగిన మిలిటరీ బ్రీఫింగ్‌లో కేంద్రం అన్ని



అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్లు కనిపిస్తోంది. దాడి ఎంతా పక్కాగా చేసిందో.. ఈ బ్రీఫింగ్ విషయంలోనూ అంతే పక్కాగా వ్యవహరించింది. ఇందులో పాల్గొన్న భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి.. కశ్మీరీ పండిట్. ఈ ఆపరేషన్‌ను వ్యూహాత్మక విజయంగా చూడటమే కాకుండా కలిసికట్టుగా చేసిన కృషిగా కేంద్రం చూపాలనుకున్నట్లు వెల్లడవుతోంది. మహిళలు నాయకత్వం వహిస్తారు.. ప్రతీకారం తీర్చుకుంటారని వెల్లడి చేయాలనుకుందని తెలుస్తోంది. పలువురు పర్యాటకులను వారి భార్యల ముందు చంపినదానికి కౌంటర్‌గా ఈ ఇద్దరు మహిళలను ముందు వరుసలో నిలబెట్టారని పలువురు అభివర్ణిస్తున్నారు.

# శాంతి సహనం పేరుతో .ఇన్నాళ్ళు భరించాం

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

ఆమనగల్లు మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నిర్వహించి టపాసులు పేల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమనగల్లు మాజీ జెడ్పిటిసి కండే హరి ప్రసాద్ మాట్లాడుతూ. మితిమీరిన సహనంతో చేతులు కట్టేసిన సమస్త భారతం కి "ఆపరేషన్ సింధూర్" తో తిరిగి భారత సమాజంలో వీరత్వాన్ని నింపిన త్రివిధ దళాధిపతులకు, వారికి వెన్నంటి నిలబడ్డ ప్రధాని నరెంద్రమోది కృతజ్ఞతలు... మీ వెన్నంటే మేము.పాకిస్తాన్ తీవ్రవాదులు కాశ్మీర్ లో హిందువుల మీద చేసిన దాడి లో భర్తలను చంపి భార్యల సింధూరం తీసేయడం టార్గెట్. అందుకే భారత ఆర్మీ ఈ ఆపరేషన్ కు పెట్టిన పేరు "ఆపరేషన్ సింధూర్", తొమ్మిది టెర్రరిస్ట్ క్యాంప్ ల పైన మన ఎయిర్ఫోర్స్ దాడి. వారి దేశంలోకి



వెళ్ళలేదు. వారి ఆర్మీ ను కవ్వించలేదు.లెవోసి లైన్ ఆఫ్ కంట్రోల్. తో సంబంధం లేదు. ఆకస్మిక దాడి ఇది. ప్రధానమంత్రి నివాసం నుండి నరేంద్ర మోదీ రాత్రంతా పర్యవేక్షిస్తున్న భారత్ ఎయిర్ ఫోర్స్ చేసిన ఈ దాడి లో జైషే మహమ్మద్, లష్కరే తోయిబా, మరియు ఇతర తొమ్మిది టెర్రరిస్ట్ హెడ్ క్వార్టర్స్ పైన మన ఆర్మీ దాడి. చనిపోయిన వారి సంఖ్య, దాడి వివరాలు 10:0 గంటలకు CCS సమావేశంలో కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది 80 మంది మరణించినట్లుగా నిర్ధారించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అమంగల్ మాజీ చైర్మన్ రాంపాల్ నాయక్, నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి పార్టీ కౌన్సిల్ నెంబర్ చెక్కల లక్ష్మణ్, అమంగల్ మాజీ కౌన్సిలర్స్ చెన్నకేశవులు , శ్రీకాంత్ సింగ్,దుడ్డు కృష్ణ యాదవ్,గోరటి నరసింహ, నాగర్ కర్నూల్ పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, కల్వకుర్తి అసెంబ్లీ బిజెపి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పద్మ ప్రశాంత్, ఆమనగల్ బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్, ఆమనగల్లు బీజేవైఎం పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, బీసి మోర్చా నాయకులు విష్ణు చారి,శ్రీనివాస్, బిజెపి పార్టీ సీనియర్ లీడర్ బుచ్చయ్య,సక్రు నాయక్, మక్తాల వెంకటయ్య, ఉప్పల నరసింహ,గాజుల మల్లయ్య, బిట్టు రాములు, ప్రవీణ్,సాయిబాబా,మహేష్,మల్లేష్,భరత్, శ్రీను, దేరంగుల పెద్దయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి





- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.07)**

జనసముద్రం న్యూస్ చౌటుప్పల్:-జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ,వీరందరూ వారి రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం రోజున తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల మండల పరిధిలోని పెద్దకొండూరు, చిన్నకొండూరు గ్రామాలలో ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించి కార్మికుల సమస్యలు తెలుసుకున్న అనంతరం నర్సింహ,సైదులు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆనాడు అనేక పోరాటాలు చేసి సాధించుకుంటే నేటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పథకాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని అన్నారు.నీడ కోసం టెంట్,తాగడానికి సరిపడా నీళ్లు,మెడికల్ కిట్టు,పనిచేయడానికి పనిముట్లు ఆనాడు ఇస్తే ఈనాటి ఈ బీజేపీ ప్రభుత్వం ఆ మౌలిక వసతులు అన్ని తొలగించిందని విమర్శించారు.కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉపాధి హామీ కార్మికులతో చెలగాటమాడుతున్నారని అన్నారు.రెండు పూటలా ఫోటోల విధానం,ఆధార్ కార్డు అనుసంధానము చేసి అనేక కొర్రీలు పెడుతుందని విమర్శించారు.పేరుకు రోజుకు 307 రూపాయలు ఇవ్వాలని ఉన్న కొలతల పేరుతో 150 నుండి 200 రూపాయలు దాట్టడం లేదని,ఈ చాలీచాలని కూలితో తమ కుటుంబాలు ఏ విధంగా పోషించుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇప్పటికైనా సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి,రోజు కూలి 600 ఇచ్చి,మౌలిక వసతులు కల్పించి,ప్రమాద బీమా సౌకర్యం కూడా తీసుకురావాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు.ఉపాధి రక్షణ కోసం,డిమాండ్ల సాధన కోసం ఈనెల 20న నిర్వహిస్తున్న గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని నర్సింహ,సైదులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు రాపోతు పద్మ,మానే సలయ్య,మండల ఉపాధ్యక్షులు చింతల సుదర్శన్,జక్కిడి రమణారెడ్డి,గూడూరు తిరుమల్ రెడ్డి,సంజీవ లక్ష్మయ్య,జక్కిడి రాజిరెడ్డి,ఉపాధి హామీ కార్మికులు పార్వతమ్మ, సత్తమ్మ, అండమ్మ, సుగుణమ్మ, లక్ష్మమ్మ, యశోద,రమణమ్మ, ఐలమ్మ, పావని, నిర్మల, సుగుణ, శంకరమ్మ, రాములమ్మ, ఈశ్వరమ్మ, చంద్రమ్మ, అనిత, లావణ్య, నరసింహ,ముత్తయ్య, లక్ష్మయ్య, మల్లయ్య, పాపయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## Citu నిరంతర పోరాటాల ఫలితమే మినీ అంగన్ వాడి టీచర్స్ 306 జీవో విడుదల

- సీఐటీయు ఆధ్వర్యంలో తాండూర్ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ మినీ అంగన్వాడీ టీచర్స్ ను మెయిన్ అంగన్వాడీ టీచర్స్ గా అప్ గ్రేడ్ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు.12 నెలల వేతనాలు (ఏరియర్స్) వెంటనే చెల్లించాలి.



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (మే 7)**

మినీ అంగన్వాడీ టీచర్స్ ను మెయిన్ అంగన్వాడీ టీచర్స్ గా (2024 జనవరిలో) రాష్ట్ర ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసింది. అయితే ఆనాడు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జీవో ఇవ్వలేదు.జీవో రానందున వీరికి పెరిగిన వేతనాలు(ఏరియర్స్)12 నెలల నుండి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకుండా పెండింగ్ లో పెట్టింది. ఈ సమస్యను పరిష్కరించాలని, అధికారికంగా జీవో ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న 12 నెలల వేతనాలు (ఏరియర్స్) వెంటనే చెల్లించాలని అంగన్వాడీ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిరంతరం అనేక పోరాటాలు నిర్వహించాము. ప్రతినెల అధికారులకు వినతి పత్రాలు అందజేశాము. ప్రాజెక్టు, జిల్లా స్థాయిలో అనేక పోరాటాలు నిర్వహించాము. హైదరాబాద్ డైరెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాలు చేశాము. శాసనసభ్యులకు ఎమ్మెల్యేలకు రాష్ట్ర వ్యాప్తంగా వినతి పత్రాలు అందజేశాము. చలో హైదరాబాద్ లు నిర్వహించాము. మార్చి 4న ప్రజావాణిని ముట్టడి చేశాము.మార్చ్ 17,18 తేదీల్లో రెండు రోజులు 48 గంటల ధర్నా కలెక్టర్ ఆఫీసుల ముందు రాష్ట్ర వ్యాప్తంగా వంటావార్పు చేసి నిరసన తెలియజేయడంతో పాటు కలెక్టర్ ఆఫీసులను దిగ్బంధనం చేశాము.ఈ విధంగా సిఐటియు ఆధ్వర్యంలో నిరంతరం చేసిన పోరాటాల ఫలితంగానే ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగన్వాడీ టీచర్స్ ను మెయిన్ అంగన్వాడీ టీచర్స్ గా అప్ గ్రేడ్ చేస్తూ 306 జీవోను విడుదల చేసింది. పోరాడి విజయం సాధించిన 4 వేల మంది మినీ అంగన్వాడీ టీచర్లకు అభినందనలు. వీరి పోరాటానికి అండగా నిలబడ్డ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అందరికీ ధన్యవాదాలు. అయితే ఈ జీవోలో 12 నెలల పెండింగ్ వేతనాలు(ఏరియర్స్) పైన రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు.వీటి పైన రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలి. 12 నెలల పెండింగ్ వేతనాలు(ఏరియర్స్) ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని, ఈ పెండింగ్ వేతనాలకు సరిపడా బడ్జెట్ ను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాం.

## రొడ్డ అంజయ్య 3వ వర్ధంతి సందర్భంగా సదస్సును జయప్రదం చేయండి





- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ పిలుపు

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.07)**

జనసముద్రం న్యూస్ చౌటుప్పల్:-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పూర్వ జిల్లా అధ్యక్షులు,అనేక కూలీ,భూ పోరాటాలు నడిపిన అమలజీవి అమరజీవి కామ్రేడ్ రొడ్డ అంజయ్య 3వ వర్ధంతి సందర్భంగా " ఈనెల 12వ తేదీన చౌటుప్పల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.బుధవారం రోజున చౌటుప్పల్ పట్టణంలోని సంఘం కార్యాలయంలో మండల అధ్యక్షులు గంగాదేవి సైదులు అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ నేటికీ అనేక మంది వ్యవసాయ కూలీలు గ్రామీణ పేదలు సెంట్ భూమి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.చౌటుప్పల్ ప్రాంతంలో సంవత్సరాలుగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న పేదలకు నూతన పాస్ బుక్కులు లేకపోవడంతో అనేక రకాలైన ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలందరికీ నూతన పాస్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేసినారు.ఇండ్లు,ఇండ్ల స్థలాలు కూడా నేటికీ చాలామందికి లేవని ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు కాకుండా ఇల్లు లేని ప్రతి పేదవారికి రాజకీయాలకతీతంగా ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వానికి నర్సింహ సూచించారు.అమరజీవి కామ్రేడ్ రొడ్డ అంజయ్య వర్ధంతి సందర్భంగా " భూమి,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ - పాలకుల వైఖరి " పై సదస్సు నిర్వహిస్తున్నామని,ఈ సదస్సుకు రాష్ట్ర,జిల్లా నాయకత్వము పాల్గొంటున్నారని ఈ సదస్సులో వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య,జిల్లా కమిటీ సభ్యులు బొయే యాదయ్య,మానే సాలయ్య,రాపోతు పద్మ,మండల ఉపాధ్యక్షులు మీసాల శ్రీనివాస్,మండల సహాయ కార్యదర్శి చింతల సుదర్శన్,మండల కమిటీ సభ్యులు యాట ముత్యాలు,జంగం అంజయ్య,గువ్వల చంద్రయ్య,కొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కీ"శే" చందు మహారాజ్ కు ఘన నివాళులు అర్పించిన TPCC ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్.





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (మే 7)**

మాజీ మంత్రివర్యులు కీ"శే" చందు మహారాజ్ 33 వ వర్ధంతి సందర్భంగా తాండూర్ పట్టణం హైద్రాబాద్ రోడ్ లో గల చందు మహరాజ్ విగ్రహానికి పులమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ప్రజాక్షేత్రంలో అంచెలంచెలుగా ఎదిగి ఈ ప్రాంత రాజకీయ చరిత్రను సృష్టించిన నాయకునికి తనతో ఉన్న అనుబంధాన్ని కార్యకర్తలతో పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చందు మహారాజ్ కుమారుడు నరేష్ మహారాజ్,మరియు తాండూరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు హబీబ్ లాల,తట్టేపల్లి సొసైటీ చైర్మన్ లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ షకూర్,మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్,తాండూరు కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ప్రెసిడెంట్ లోంక నర్సిములు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.ః

## ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



**జనసముద్రం న్యూస్ కోహెడ మే 7: (కోహెడ ప్రసాదరావు)**

సిద్దిపేట జిల్లా దుద్దేడ టోల్ గేట్ నుండి సిద్దిపేట కలెక్టరేట్ వరకు కరీంనగర్ డిపో ఆర్టీసీ బస్సు లో బుధవారం రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్తూ ప్రయాణికుల్ని ఆశ్చర్యానికి గురి చేశారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకుగాను హైదరాబాద్ నుండి బయలుదేరిన మంత్రి దుద్దెడ టోల్ గేటు వద్ద కారు దిగి ఆర్టీసీ బస్సులో ఎక్కారు.మంత్రి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసి తమ సమస్యలు అడిగి తెలుసుకోవడం పై ప్రయాణికుల హర్షం కనబరుస్తున్నారు.బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు మంత్రి పొన్నం ప్రభాకర్ తో ముచ్చటించడంతోపాటు సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు.మహా లక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ లో అందుతున్న ఉచిత ప్రయాణం పై ఆరా తీశారు.ఉచిత ప్రయాణంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తొమహిళా ప్రయాణికులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.కరీంనగర్ డిపో కి చెందిన ఎక్స్ ప్రెస్ బస్సులో చాలా వరకు మహిళా ప్రయాణికులు ఉండడంతో మహా లక్ష్మి పథకాన్ని మహిళా ప్రయాణికులు చాలా బాగా ఉపయోగించుకుంటుడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ సంతోషం వ్యక్తం చేశారు.ఆర్టీసీ కి ప్రతి నెల ప్రభుత్వం 330 కోట్లు చెల్లిస్తుందని తెలిపారు.గత ప్రభుత్వం ఆర్టీసీ నీ నిర్వీర్యం చేస్తా తాము ఆర్టీసీని నిలబెట్టామని తెలిపారు.ఆర్టీసీ కొత్త బస్సులు కొనుగోలు చేశామని దేశానికి తెలంగాణ ఆర్టీసీ రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు.తమకు బస్సులో ఉచిత ప్రయాణం వల్ల చాలా డబ్బులు ఆదా అవుతున్నాయని రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నామని మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు.విద్యార్థులతో మాట్లాడారు.బాగా చదువుకోవాలని సూచించారు.ఆర్టీసీ డ్రైవర్ ,కండక్టర్ తో మాట్లాడారు. ఆర్టీసీ సమస్యలు పరిష్కారం చేస్తామని నిన్న జేఏసీ నాయకులతో జరిగిన సమావేశంలో కూడా చెప్పమన్నారు.సమ్మె పై వెనక్కి తగ్గి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూసినందుకు ఆర్టీసీ ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు.

## బిజెపి బీబీనగర్ మండల అధ్యక్షుడిగా సదానంద గౌడ్

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.07)**



జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన భువనగిరి సదానందం గౌడ్ ను బీబీనగర్ మండల బిజెపి అధ్యక్షుడిగా నియమించారు.ఈ సందర్భంగా సదానంద గౌడ్ మాట్లాడుతూ తనను నియమించిన జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్,బీజేపీ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా మండలంలో పార్టీ అభివృద్ధికి తోడ్పడతానని,స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.నాయకులను,కార్యకర్తలను కలుపుకొని పోతానని పేర్కొన్నారు.

# ఉగ్రవాద శిబిరాల ధ్వంసం పట్ల సర్వత్రా హర్షం

- మహిళా సైనికా అధికారుల ప్రెస్ మీట్ ఆసక్తిగా తిలకించిన ప్రజలు
- భారత సైనికులకు అభినందిస్తున్న గ్రామీణ ప్రజలు

జన సముద్రం న్యూస్, కోహెడ, మే 6:( కోహెడ ప్రసాదరావు )

ఉగ్రవాద శిబిరాల ను విధ్వంసం చేసిన భారత సైన్యం కు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని తొమ్మిది ప్రాంతాలపై భారత్ ఆర్మీ మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మెరుపుదాడులు చేసిందన్న సమాచారం టీవీ ల ద్వారా తెలుసుకున్న ప్రజలు ఆసక్తిగా వార్తా కథనాలను విన్నారు. అర్ధరాత్రి రాఫెల్ జెట్లతో విరుచుకుపడిన వైనం, భారత్ అత్యంత చాక చక్యంగా వ్యవహరించి,కేవలం ఉగ్రస్థావరాలను టార్గెట్ గా చేసుకుని ఎటాక్ చేసిన తీరు పట్ల అభినందనలు



వెల్లువెత్తుతున్నాయి. పెహల్గాం లో అమాయకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను మట్టు పెడతామన్న ప్రధాని మోడీ ప్రతిజ్ఞను భారత సైన్యం చాకచక్యంగా నెరవేర్చందని అభినందిస్తున్నారు.తాజాగా ఈ 'ఆపరేషన్ సిందూర్'పై విదేశాంగ శాఖ, రక్షణ శాఖ సంయుక్త మీడియా సమావేశం నిర్వహించి విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ, సీమంతర ఉగ్రవాదంలో 350 మంది భారతీయులు మృతి చెందారని, 800కి గాయాలయ్యాయిని, 600 సైనికులు మృతి చెందారని, 1400 మంది సైనికులు గాయపడ్డారన్న వార్తలను ప్రజలు టీవీల ముందు కూర్చొని ఆసక్తిగా విన్నారు.ఇకపై ఇలాంటివి ఉండ కుండా ఉండేందుకు ఆపరేషన్ సిందూర్ చేపట్టామని వారు ప్రకటించడం ఆసక్తిగా గమనించారు. పహల్గాం ఉగ్రదాడికి ది రెసిస్టెన్స్ ఫోర్స్ ( టి ఆర్ ఎఫ్ ) బాధ్యత తీసుకుంద పాక్ ఉగ్ర సంస్థల కోసం టీఆర్ఎఫ్ పనిచేస్తుందని, టీఆర్ఎఫ్ ద్వారా ఎల్ఈటీ దాడులను భారత్ లో కొనసాగిస్తోందని అధికారులు వెల్లడించడం, నిఘా వ్యవస్థల ద్వారా ఉగ్రదాడులకు పాల్పడిన వారిని గుర్తిం చామని తెలపడం,అంతర్జాతీయ వేదికలపై ప్రపంచ దేశాలను పాక్ తప్పుదారి పట్టిస్తోందని,భారత్ పై రానున్న రోజుల్లో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నట్లు సైనిక్ అధికారులు ప్రకటించడం ప్రజలు ఆసక్తిగా తిలకించారు. మొత్తం మీద భారత సైనికులను గ్రామీణ ప్రజలు సైతం అభినందిస్తూ ఉగ్రవాదులను, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు భారత సైన్యం విజయవంతంగా బుద్ధి చెప్పడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది.

## రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ముందస్తు జన్మదిన వేడుకలు



జనసముద్రం న్యూస్, కోహెడ, మే 7 : (కోహెడ ప్రసాదరావు)

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి స్థానిక శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ 58వ జన్మదినోత్సవ వేడుకలను ఒకరోజు ముందుగా బుధవారం జరప కొన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ ను సన్మానించారు. గురువారం ఆయన జన్మదినోత్సవం అయినప్పటికిని బుధవారం ఆయన విచ్చేసిన సందర్భముగా ముందస్తుగా జన్మదినోత్సవ వేడుకలను జరిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి కేక్ కట్ చేసి అభినందించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పలువురు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు,అభిమానులు, అధికారులు ఉద్యోగులుపాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

జన సముద్రం న్యూస్ కోహెడ మే 7 : (కోహెడ ప్రసాదరావు )

హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం పంపిణీ చేశారు.41 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ మంత్రి పొన్నం ప్రభాకర్ చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల జయరాజ్,ఆర్డీవో, ఎమ్మార్వో , ఇతర అధికారులు,ముఖ్యనేతలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ,అధికారులకు వివరాలు ఇవ్వగానే కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు వెంటవెంటనే రిలీజ్ చేస్తుంది. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలైనా కొనసాగిస్తున్నాం.. చెక్కులు ఎక్కడ ఆలస్యం జరగడం లేదు..పెళ్లి అయిన తరువాత వివరాలు వెంటనే సేకరించిన అధికారులు నిధులు విడుదల చేయాలి గ్రామాల్లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 గ్యాస్,సన్న బియ్యం పంపిణీ చేస్తుంది ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని అన్నారు.గత 10 సంవత్సరాల్లో హుస్నాబాద్ నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో 1237 డబుల్ బెడ్ రూం ఇళ్లకు సంక్షన్ అయితే ఇల్లు ఇచ్చిన 443 మాత్రమే డబుల్ బెడ్ రూం ఇల్లు లబ్ధిదారులకు ఇచ్చారు.. 227 నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు.ప్రజా పాలన ప్రభుత్వం లో ఒక్క ఏడాదిలోనే



ఒక్కో నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లు 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం.. ప్రతి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నా మనీ వెల్లడించారు.రెండు నెలల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు ప్రక్రియ జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ సాఫీగా జరగాలని అధికారులకు సూచించారు.పేదలల్లో పేదలను ఎంపిక చేయాలని అన్నారు.రాజకీయాలకు అతీతంగా ఎలాంటి అవినీతికి తావులేకుండా ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులకు ఎంపిక చేయాలని కోరారు.మొదటి దశలో ఇల్లు రాకపోతే రెండు నెలల్లో రెండో దశ ఇల్లు వస్తున్నాయని తెలిపారు.ఇళ్లు కట్టుకునే వారికి అప్పు కావాలన్న మహిళా సంఘాల నుండి లక్ష రూపాయల అప్పు ఇస్తుందని వివరించారు.అర్హులందరికీ సన్న బియ్యం వస్తున్నాయని అన్నారు. ఒక్క సిద్దిపేట జిల్లాలో 47 వేల మంది కొత్త వ్యక్తులకు రేషన్ బియ్యం ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం వస్తున్నాయని పెర్కొన్నారు.

## చిన్నారి నిహారిక కు సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం



మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 7

మహాబూబబాద్ జిల్లా కేసముద్రం,మే 7,న్యూస్ తెలంగాణ:కేసముద్రం మండలం తాళ్ల పూస పల్లి గ్రామానికి చెందిన మెంచు పద్మ- వెంకన్న గౌడ్ దంపతుల కుమార్తె నిహారిక నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారి నిహారికను ఆశీర్వదించి నూతన పట్టు వస్త్రాలు బహూకరించి చిన్నారి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు తనకి మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆశీర్వదించారు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కిరణ్,కన్నయ్య,కొండేటి కళాధర్,గొడిషాల వెంకన్న,సునీత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి గా మరియు తెలంగాణ మత్స్య పారిశ్రామిక సంఘం

- అకౌంటెంట్ గా నాగరాజ్ ముదిరాజ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 7

మహబూబాబాద్ జిల్లా వాసి అయిన నిమ్మల నాగరాజు ఎన్నో రోజుల నుండి ముదిరాజ్ క్రియాశీలక కార్యక్రమాలలో పాల్గొనడం, మరియు ముదిరాజ్ ఉద్యమం అయినటువంటి రిజర్వేషన్లు బీసీ(డీ) నుంచి బీసీ(ఏ) కి మార్పు అటువంటి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ ముదిరాజ్ యువత ఎప్పుడు శ్రామిక వర్గానికే కాక, రాజకీయ రంగంలో కూడా రాణించాలనే అతడి ఆలోచనలకి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంగం రాష్ట్ర అధ్యక్షులు లల్లు ముదిరాజ్ నిమ్మల నాగరాజు ని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంగం ప్రధాన కార్యదర్శి గా నియమించారు. అలాగే తెలంగాణ మత్స్య పారిశ్రామిక సంగం చైర్మన్ సాయి కుమార్ గారు కూడా అతనిని తెలంగాణ మత్స్యపరిశ్రామిక సంఘానికి అకౌంటెంట్ గా



నియమించడం జరిగింది. కావున అతని సేవలని గుర్తించి ముదిరాజ్ సంగం లో మత్స్య పారిశ్రామిక సంగం లో ఒక స్థానం కల్పించినందుకు వారికి నాగరాజ్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలియచేశారు.

## ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వక కలిసిన యువ నాయకుడు సురేష్



యాదాద్రి భువనగిరి జిల్లా (మే.07)

జనసముద్రం న్యూస్ మోటకొండూర్:-జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను బుధవారం రోజున హైదరాబాద్లోని వారి నివాసంలో మర్యాదపూర్వకం కలిసిన యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు చామల సురేష్ రెడ్డి.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం పై మంత్రి పొన్నం హర్షం



జన సముద్రం న్యూస్ కోహెడ మే 7:( కోహెడ ప్రసాదరావు )

ఆపరేషన్ సింధూర్ విజయవంత ం కావడం పట్ల రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం కొహెడ మండల కేంద్రంలో బుధవారం ఈ సందర్భంగా నిర్వహించిన సంబరాల్లో పాల్గొని, భారత జవానులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, తొలుత భారత్ మాత కి జై అంటూ నినాదాలు చేస్తూ, హర్షం కనబరిచారు. జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ టూరిస్టుల పై ఉగ్రవాదుల దాడి కి నిరసనగా ఆపరేషన్ సింధూర్ భారత ప్రభుత్వం చేపట్టిందని ఉన్నారు.భారత ప్రభుత్వం ఉగ్రవాద స్థావరాల పై చేసిన దాడి ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం పై గట్టి చప్పట్ల తో అభినందనలు తెలుపుతున్నట్లు తెలిపారు.రాజకీయాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు పూర్తి మద్దతు తెలుపుతున్న ట్లు వెల్లడించారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంతో పాటు అన్ని పార్టీల నాయకులు ఈ చర్యను సమర్థిస్తున్నాయని తెలిపా రు.ప్రజలందరూ ఉగ్రవాదుల చర్యలకు బుద్ధి చెప్పే విధంగా సైనిక చర్యలు ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని మంత్రి అన్నారు .దేశ సమగ్రతకు పాటుపడుతున్న సైనిక చర్యలకు మద్దతు ఇస్తున్నామని,వారికి మానసిక ధైర్యం ఇచ్చే విధంగా ఈ కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు.సైనికులకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.

## వేసవి సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 7

మహబూబాబాద్ జిల్లా లో పలు ప్రవేట్ పాఠశాలలో క్లాసులు నిర్వహిస్తున్న పట్టించుకోని విద్యాశాఖ అధికారులు వేసవి సెలవుల్లో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్,కార్పోరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పట్ల మధు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా తొర్రూర్ మండల కేంద్రంలో జరిగిన ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకులు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి సెలవులు ఇస్తే కొన్ని ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలో విరుద్ధంగా క్లాసులు నిర్వహించడం ఏంటని ప్రశ్నించారు... ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలలో ముందు ధర్నాలు చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి ఏమాత్రం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు... విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలలకు అండదండలుగా నిలుస్తున్నారని అన్నారు.. దీనిపై వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి వేసవి సెలవుల్లో పాఠశాల నడుపుతున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్ తోడూరు మండలం ఉపాధ్యక్షులు మహేష్ మండల నాయకులు సందీప్, త్రిష, వినోద్, ప్రవీణ్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్,రెవెన్యూ అధికారులతో బునాదిగాని కాల్వను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం





యాదాద్రి భువనగిరి జిల్లా (మే.07)

జనసముద్రం న్యూస్ బీబినగర్ మండలం మక్తానంతారం ఏర్రగుంట వద్ద బునాదిగాని కాల్వ పనులు త్వరితగతిన ప్రారంబించడానికి ఇరిగేషన్,రెవెన్యూ అధికారులతో మరియు రైతులతో,నాయకులతో కాల్వ వెంబడి తిరిగి పరిశీలించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.బునాధిగాని కాల్వ పనులను పరిశీలించి,269 కోట్ల రూపాయల పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు.రైతులకు ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేస్తాం అని తెలియజేసారు.అనంతరం కాలువ పనులు త్వరితగతిన ప్రారంబించాలని ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు,ఆర్డీవో క్రిష్నా రెడ్డి,స్పెషల్ డిప్యూటి కలెక్టర్ లాండ్ ఎక్వసేషన్ జగ్గన్నాదరావు,ఇరిగేషన్ యస్ఈ వెంకటేశ్వర్లు,ఈఈ పోచమల్లు,డీఈ లావణ్య,ఏజెన్సీ వారితో రివ్యూ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కసిరెడ్డి నారాయణరెడ్డి,గోలి పింగల్ రెడ్డి,పంజాల రామాంజనేయులు గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబు,భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య,మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు,కార్యకర్తలు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మంథని డివిజన్ అధ్యక్షులు



- గోగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో తహసిల్దార్ కు శాలువాతో ఘన సత్కారం

జనసముద్రం న్యూస్ : మే 7 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

ఇటీవల బదిలీపై మంథని మండలానికి తహసిల్దారుగా విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన గిరివేన కుమారస్వామిని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయకుమార్, మంథని డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, మంథని మండల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య, మంథని మండల ప్రధాన కార్యదర్శి జాడి జంపన్న లు పాల్గొన్నారు.

# భారత స్వతంత్ర చరిత్రలో ఒక మహెూ జ్వలశక్తి అల్లూరి...

- ఆయన సాగించిన సాయుధ పోరాటం భారత స్వతంత్ర ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం...
- జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్




**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మే 07:-** భారత స్వతంత్ర చరిత్రలో ఒక మహెూ జ్వలశక్తి అల్లూరి సీతారామరాజు అని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న కొనియాడారు.స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్,అల్లూరి సీతారామ రాజు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి సీతారామరాజు పాత్ర కీలకమైందని,పరిమిత వనరులతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన పోరాటయోధుడని,మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేశారన్నారు. అల్లూరి సీతారామ రాజు 1897 జులై 4 న విశాఖపట్నం జిల్లా పాండ్రంగి లో జన్మించారు.మన్యం ప్రజల దీన స్థితిగతులను పరిశీలించి, బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా మన్యం ప్రజల తో కలిసి పోరాడారన్నారు.గెరిల్లా యుద్ధ తంత్రకళను ఉపయోగించి బ్రిటీష్ సైన్యానికి ముచ్చెమటలు పట్టించారు. స్థానికులు ఆయనను 'మన్యం వీరుడు'అని పిలుచుకునేవారు.అడ్డతీగల,అన్నవరం,చింతలపల్లి కృష్ణదేవపేట రంపచోడవరం నర్సీపట్నం ప్రాంతాలలో ఆయన సాగించిన ఆయుధ పోరాటాలు అల్లూరిలోని అకుంఠిత స్వతంత్ర దీక్షకు ఆనవాలున్నారు.అపర దేశభక్తుడు అల్లూరి త్యాగాలు అజరామరం.ఆ వీరుడు స్ఫూర్తి భారతీయ యువతకు చిరస్మరణీయంగా నిలిచిపోతుందని ఎస్పీ పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఏ.ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు ఏవో సుజాత,సూపర్డెంట్ సరస్వతి,ఆర్ ఐ లు మహేష్,వలి,డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు,ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్,ఆర్.ఎస్.ఐ లు వీరన్న వెంకటేశ్వర్లు,ప్రదీప్ సింగ్,ఏఆర్ పోలీస్,డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి విమానాశ్రయంలో మాక్ డ్రిల్ నిర్వహించిన పోలీసులు..







**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మే 07:-** ఉగ్రవాదులు దాడులు చేపడితే ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టాలి వారిని ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై భద్రతపరంగా బుధవారం శ్రీ సత్యసాయి విమానాశ్రయంలో పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు.కేంద్ర హెూంశాఖ ఆదేశాల మేరకు,జిల్లా కలెక్టర్ చేతన్,జిల్లా ఎస్పీ వి.రత్న విమానాశ్రయంలో జరిగిన ఈ మాక్ డ్రిల్ ను పరివేక్షించారు.డీఎస్పీలు విజయకుమార్, శ్రీనివాసులు,ఆర్ఐలు మహేష్,వలి ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించారు. విమానాశ్రయంలో ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడినప్పుడు,వెంటనే తీసుకోవలసిన జాగ్రత్తలు, సైరన్లు మోగినప్పుడు తక్షణమే ఏమి చేయాలి రక్షణ కోసం ఎలాంటి చర్యలు చేపట్టాలి, అనే విషయాలపై స్పెషల్ పార్టీ పోలీసులు,బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్,ఫైర్,హెల్త్ సిబ్బంది వెంటనే చేపట్టే చర్యలు మాక్ డ్రిల్ ద్వారా చూపించారు.దాడులుకు పాల్పడితే ఆ సమయంలో ఎలాంటి భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలి,వివిఐపి లకు ఎలాంటి రక్షణ కల్పించాలి ప్రమాదం జరిగిన వెంటనే వారిని అంబులెన్స్ ద్వారా హాస్పిటల్ కు ఎలా తరలించాలి,బాంబులు అమర్చిన ప్రాంతాన్ని డాగ్స్ స్క్వాడ్ ద్వారా గుర్తించి వాటిని ఎలా డిస్పోజల్ చేయాలి అనే విషయాలపై మార్క్ డ్రిల్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కలెక్టర్ తో పాటు, డీఎస్పీలు విజయకుమార్,శ్రీనివాసులు, ఆర్డీవో సువర్ణ,తహశీల్దార్ కళ్యాణ్,సిఐలు,సునీత, సురేష్,ఆర్ ఐ లు, మహేష్,వలి,ఎస్బిఎస్ఐ ప్రదీప్ కుమార్,ఎస్ఐలు లింగన్న, కృష్ణమూర్తి ఆర్ఎస్ఐలు వీరన్న, వెంకటేశ్వర్లు,ప్రదీప్ సింగ్,అన్ని శాఖల అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట ఎంపీడీవో గా గౌస్ బాషా

**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ మే 7** ఒంటిమిట్ట మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) గా ఎస్ గౌస్ బాషా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన మదనపల్లిలో ఏవో గా పని చేస్తూ పదోన్నతి పై ఒంటిమిట్టకు ఎంపీడీవో గా వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు ఉపయోగపడేలాగా అమలు చేస్తామని తెలిపారు సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి లోటుపాట్లు జరిగిన వాటిని తక్షణమే పరిశీలించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు మండలంలో బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరి ఎందుకు ప్రయత్నిస్తామన్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో గౌస్ భాషా ఎంపీపీ ప్రతినిధి నల్లగొండు వెంకటసుబ్బారెడ్డి ఘనంగా సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అందుబాటులో ఉండాలని సూచించారు సంక్షేమ పథకాల అమల్లో ఏదైనా సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించాలన్నారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు వైస్



చైర్మన్ కట్టా యానాదయ్య ప్రజా నాయకులు చౌడయ్య కడప మౌలాలి మైనార్టీ నాయకులు అజమతుల్లా తదితరులు పాల్గొని ఎంపీడీవో కు శుభాకాంక్షలు తెలిపారు

## మే 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు , భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు





**జనసముద్రంన్యూస్, మే 7, పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా** కాసా రాంబాబు మాట్లాడుతూ మే 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతుందని ఈ సమ్మెను పిడుగురాళ్ల పట్నంలో విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపైన సమరసింహాల్లా పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. అదేవిధంగా భవన నిర్మాణ కార్మికులకు రావాల్సిన సంక్షేమ బోర్డులో ఉన్నటువంటి నిధులు గాని, క్లెయిమ్స్ గాని ఏమాత్రం అందట్లేదని తక్షణమే క్లైమేషన్ పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు .కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, రైతులకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు కూలీలకు 200 రోజులు పని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గర్విపూడి నాగేశ్వరావు, బొల్లి బెల్లారా, చింతపల్లి రమేష్, కుమ్మరి ప్రకాష్, రామయ్య, బంక బుజ్జి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు పాలకొండ్రాయుడు..






- మాజీ ఎంఎల్ఏ పాలకొండ్రాయుడు పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శ శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి జనసముద్రం న్యూస్ మే 7** ప్రజానాయకుడు సుగవాసి పాలకొండ్రాయుడు అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం పాలకొండ్రాయుడు పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళు లు అర్పించారు. వారి మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుమారులు సుగవాసి బాల సుబ్రమణ్యం, సుగవాసి ప్రసాద్ బాబులను పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పాలకొండ్రాయుడు రాజకీయ జీవితంలో ప్రత్యేక ముద్ర వేసుకున్నారన్నారు. నాలుగు పర్యాయాలు ఎం ఎల్ ఏ గా ,ఒక పర్యాయం ఎంపీగా పనిచేసిన పాలకొండ్రాయుడు మృతి నియోజక వర్గానికి తీరనిలోటన్నారు. నిరంతరం ప్రజాశ్రేయస్సుకే పాటుపడ్డారని, ప్రజల హృదయాలలో శాశ్వితంగా నిలిచారన్నారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, కౌన్సిలర్లు కొలిమి చాన్ బాష, ఫయాజ్ అహమ్మద్, సుగవాసి శ్యామ్, జానం రవీంద్ర యాదవ్, అష్రఫ్,సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సాదక్ అలీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధివిజయ్ భాస్కర్, పట్టణ అధ్యక్షుడు నవాజ్, తిరుపాల్ నాయుడు, రియాజర్ రెహమాన్, మాజీ కో ఆప్షన్ జాఫర్ అలీ ఖాన్, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి,వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, యువజన విభాగం అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్, గోపాల రెడ్డి,అశోక్,ఖలీల్, చుక్కా అంజనప్ప, సగినాల శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో బేబీ కిట్ల సరఫరా పథకాన్ని పునరుద్ధరించనున్న ప్రభుత్వం



**జనసముద్రంన్యూస్, మే7 , అమరావతి** ఏపీ రాష్ట్రంలో 2014-19 కాలంలో అమలైన 'బేబీ కిట్లు' పథకాన్ని పునరుద్ధరించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించుకుంది. నవజాత శిశువుల ఆరోగ్యాన్ని కాపాడటానికి ఉద్దేశించిన 11 వస్తువులతో(దోమ తెరతో కూడిన బేబీ బెడ్, వాటర్ ప్రూఫ్ కాట్ షీట్, బేబీ డ్రెస్, వాష్ బుల్ నేప్కిన్స్, టవల్, బేబీ పౌడర్, బేబీ షాంపూ, బేబీ ఆయిల్, బేబీ సబ్బు, సోప్ బాక్స్, బేబీ రాటిల్ టాయ్) కూడిన ప్రతి కిట్ కు రూ.1,410లు ఖర్చు అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది.

## మాచర్ల పురపాలక సంఘ పరిధిలో మరుగుదొడ్లు నిర్మించుకొనుటకు దరఖాస్తులు స్వీకరణ: డి.వేణుబాబు.



**జనసముద్రం న్యూస్, మాచర్ల, మే 07.** మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పురపాలక సంఘ పరిధిలో స్వంత గృహము కలిగి ఉండి, వ్యక్తిగత మరుగు దొడ్లు లేని వారు, మరుగు దొడ్లు నిర్మించుకొనుటకు లబ్దిదారులకు స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ వారు రూ.15,000/-లు సబ్సిడీ గా మంజూరు చేయుదురు. అందుకు సంబంధించి మీ పరిధిలో గల వార్డు సచివాలయం నందు, మౌళిక సదుపాయముల కార్యదర్శి (ఎమినిటీస్ సెక్రటరి) వారిని సంప్రదించి, సంబంధిత ధరఖాస్తు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ మొదలగు పత్రములను ది.12-05-2025 (సోమవారము) లోపు సమర్పించవలసినదిగా కోరడమైనదనీ. మాచర్ల పురపాలక సంఘం కమిషనర్ డి. వేణుబాబు తెలిపారు.

## తొండపిలో ఘర్షణ.. ఒకరి పరిస్థితి విషమం.



**పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, మే 7.** ముప్పాల మండలం తొండపి గ్రామంలో మద్యం మత్తులో ఇద్దరు వ్యక్తులు ఘర్షణకు దిగడంతో చల్లా వాసు అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అతడి పరిస్థితి విషమంగా ఉండటంతో గుంటూరు జీజీహెచ్కు తరలించారు. దాడికి పాల్పడిన దుగ్గినేని రామయ్యను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గ్రామంలో శాంతిభద్రతలు కాపాడేందుకు 56 మంది సిబ్బందితో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు.

## విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు



- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మే 07:-** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విప్లవ జ్యోతి అని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కొనియాడారు.అల్లూరి వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో,అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి,నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జాతికి అల్లూరి చేసిన సేవలను కొనియాడారు.అల్లూరి చేసిన స్వాతంత్ర్య పోరాటం ఎందరో వీరులకు స్ఫూర్తినిచ్చిందని అన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో అల్లూరి చరిత్ర ఒక ప్రత్యేక అధ్యాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ సారధి,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి,ఏవో వెంకటనారాయణ,పర్యటక శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు,గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి,డీ ఐ పీ ఆర్ ఓ వేలాయుధం,కలెక్టరేట్ అన్ని సెక్షన్ల సిబ్బంది ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కి, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ లు కి స్వాగతం పలికిన మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి



**రాయచోటి, మే 7:-** రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కి రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బుధవారం రాయచోటి పట్టణంలోని టిడిపి నాయకులు మండిపల్లి రాహుల్ రెడ్డి నివాసం నందు పూల బొకేలు అందజేసి ఘన స్వాగతం పలికారు.రాయచోటి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు, మృతి చెందడంతో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు బీసీ జనార్ధన్ రెడ్డి , రాష్ట్ర టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు పొంగునురు ఇంచార్జ్ చల్లా బాబు రాయచోటి కి రావడం జరిగింది.

జనసముద్రం న్యూస్
గురువారం 08-05-2025

# ఎన్ స్ పి కాలనీలోని బాధితులకు అండగా నిలిచిన దళిత సంఘాలు.



పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, మే 7.
నరసరావుపేట మండలం లింగంగుంట శృంగేరి శంకర మఠం 'బ్రహ్మణఅగ్రహారం' క్రింద 18 వందల ఎకరాల భూమి ఉంది.అందులో ఎన్ ఎస్ పి కాలనీ క్రింద 43 ఎకరాల భూమిని పీఠాధిపతి దానం చేశాడు.ఈభూమిలో 8ఎకరాల భూమిని శంకర భారతి హైస్కూల్ కు కేటాయించగా, మిగిలిన 35 ఎకరాల భూమిని ఎన్ ఎస్ పి లో పనిచేసిన ఉద్యోగులకు క్వార్టర్స్ నిర్మాణం చేసారు. గత 60 సంవత్సరాలుగా ఈ కాలనీ లో షుమారు 300 కుటుంబాలు నివాసం ఉండేవారు.అందులో ఆర్థిక స్థోమత గలిగిన కొన్ని కుటుంబాలు నివాస స్థలాలు కొనుగోలు చేసి వెళ్ళి పోయారు.మరికొన్ని కుటుంబాలకు గత ప్రభుత్వం నివాస స్థలాలు కేటాయించింది.కానీ ఇళ్ల నిర్మాణం మరచింది.పట్టాల్లోనే నివాస స్థలాలు ఉన్నాయి.ఆ పట్టాలు కూడా గత ప్రభుత్వం తీసుకుంది. ఎన్ ఎస్ పి కాలనీ లో శిధిలావస్థలో ఉన్న క్వార్టర్స్ లో ప్రస్తుతం 62 కుటుంబాలు (విశ్రాంత ఉద్యోగులు,పెన్షనర్లు)మాత్రమే గత 40 సంవత్సరాలుగా నివశిస్తూ కాలం వెళ్ళ తీస్తున్నారు. దట్టమైన అడవి లా ఉండే ఈ కాలనీలో పాములు, తేళ్లు మధ్య ఉన్న ఈ కుటుంబాల అభివృద్ధికి గానీ, శిధిలావస్థలో ఉన్న క్వార్టర్స్ ను రిపేర్లు చేయించడానికి గానీ ముందుకు రాని గత, ప్రస్తుత ప్రభుత్వాలు నరసరావుపేట ను పల్నాడు జిల్లా గా ప్రకటించిన అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కాలనీవాసుల అనుమతి లేకుండానే తాత్కాలిక భవనాలు నిర్మించారు.అందులో ముఖ్యంగా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలు ఏర్పరచి పాలన కొనసాగిస్తున్నారు.అప్పటి నుండి కాలనీవాసులకు కష్టాలు మొదలయ్యాయి.వారు నివశిస్తున్న కాలనీలోనే వారు పరాయివారయ్యారు.ఆ ప్రాంతాన్ని నిషిద్ధ ప్రదేశంగా మార్చి వేశారు.పోలీస్ పేరేడ్ గ్రౌండ్ కోసం స్థలం కేటాయించారు.కాలనీ ప్రాంగణంలో విశాలమైన రోడ్లు నిర్మాణం చేసిన అధికారులు కాలనీ చుట్టూ ముళ్ల కంచె వేశారు.ఆ రోడ్ల మీద కాలనీవాసులు నడువకుండా ఆంక్షలు విధించారు. ఈ విషయమై కాలనీ వాసులు పాలక పక్ష, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నేతలను పలుమార్లు కలిసి లిఖిత పూర్వకంగా అర్జీలు ఇచ్చారు.వారు కూడా పక్కా ఇళ్లు నిర్మించిన అనంతరమే ఖాళీ చేయాలని, అప్పటి వరకు మీరు ఖాళీ చేయాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. కానీ కాలనీ వాసులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే క్వార్టర్స్ కాళీ చేసి వెళ్లి పోవాలని హుకుం జారీ చేస్తున్నారు.ఈ తంతు కొద్ది రోజులుగా కొనసాగుతున్న తరుణంలో 5-5-2025 రాత్రి నరసరావుపేట టూ టౌన్ సి ఐ తన మందీ మార్బలంతో కాలనీకి చేరుకున్నారు.విద్యుత్ నిలిపి వేయించారు.కాలనీ యువకుల బైకులను బలవంతంగా స్టేషన్ కు తరలించారు.పోలీసుల చట్టవిరుద్ధ చర్యలను ప్రశ్నించిన కాలనీవాసులను అవమానించారు.తెల్లవారేలోపు క్వార్టర్స్ ఖాళీ చేసి వెళ్లి పోవాలని బెదిరించారు.జెసిబిలతో కూల్చి వేస్తామని హెచ్చరించి వెళ్లారు. పోలీసుల హెచ్చరికల నేపథ్యంలో 62 కుటుంబాలు సమావేశం నిర్వహించారు.6-5-2025 స్థానిక ప్రజాప్రతినిధి అరవింద బాబును, జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించారు.విషయం పసిగట్టిన పోలీసులు ఎస్ పి, కలెక్టర్ ఆదేశాల మేరకు కాలనీవాసులు కలెక్టర్ కాంపౌండ్ దాటకుండా ఆంక్షలు విధించారు. విషయం తెలుసుకున్న కుల నిర్మూలనా పోరాట సమితి, ప్రగతిశీల కార్మిక సమాఖ్య, సిపిఎం, సిపిఐ, ముస్లిం, బిసి సంఘాల నాయకులు బాధితులకు అండగా నిలిచారు. కాలనీవాసులకు ప్రభుత్వమే నివాస స్థలాలు మంజూరు చేసి వారికి పక్కా ఇళ్లు నిర్మించిన తర్వాత నే వారిని ఖాళీ చేయాలని, అప్పటి వరకు వారు నివశిస్తున్న క్వార్టర్స్ లోనే ఉండనివ్వాలని కలెక్టర్ ను డిమాండ్ చేశారు.కాలనీ ప్రజలపై అధికారులు ఎటువంటి వేధింపులకు గురి చేయొద్దని విజ్ఞప్తి చేశారు.అనంతరం వినతి పత్రాన్ని కలెక్టర్ కు అందజేశారు. బాధితులకు అండగా నిలిచిన వారిలో కె కృష్ణ రాష్ట్ర కార్యదర్శి, జక్కా బ్రహ్మయ్య, చలంచర్ల అంజి (కుల నిర్మూలనా పోరాట సమితి) కంబాల ఏడుకొండలు,శిఖినం సాంబయ్య,జిల్లా కమిటీ సభ్యులు (ప్రగతిశీల కార్మిక సమాఖ్య) కాసా రాంబాబు జిల్లా సహాయ కార్యదర్శి (సి ఐ టి యు) వైదన వెంకట్ ఏరియా కార్యదర్శి (సి పి ఐ) బాదుగున్నల శ్రీనివాసరావు రాష్ట్ర అధికార ప్రతినిధి (బిసి సంక్షేమ సంఘం)వై గోపాల రావు జిల్లా నాయకులు (రైతుసంఘం) ఎస్ కె మస్తాన్ వలీ జిల్లా కార్యదర్శి (యం ఐ యం) గోదా జాన్ పౌల్ రాష్ట్ర అధ్యక్షులు (మాలమహానాడు)బోరుగడ్డ అంబేద్కర్ జిల్లా కార్యదర్శి (మాలమహానాడు) నేలటూరి మురళి మాజీ కౌన్సిలర్ (12వార్డు) గోదా రమేష్ వ్యవస్థాపక అధ్యక్షులు (బహుజన హక్కుల పోరాట సమితి) తదితరులు ఉన్నారు.

## సుగవాసి పాలకొండ్రాయుడు మృతి రాష్ట్రానికి, పార్టీకి తీరని లోటు






- పాలకొండ్రాయుడు భౌతిక కాయానికి నివాళులు అర్పించిన జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి జనసముద్రం న్యూస్ మే 7
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ,మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండ్రాయుడు మృతిచెందడం పార్టీకి తీరని లోటని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని దివంగత మాజీ ఎమ్మెల్యే పాలకొండ్రాయుడు భౌతిక కాయానికి మంత్రులు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.... సుగవాసి పాలకొండ్రాయుడు మృతి చెందడంతో రాష్ట్రం ఒక గొప్ప నాయకున్ని కోల్పోయిందన్నారు. వారి మరణం రాష్ట్రానికి టిడిపికి తీరని లోటని సుగువాసి పాలకొండ్రాయుడు గత నాలుగు శతాబ్దాలుగా తన రాజకీయ జీవితం ప్రజలకు అంకితం చేసి ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన ఒక గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన మరణం చాలా బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ.... సుగవాసి పాలకొండ్రాయుడు ఎంపీగా ఎమ్మెల్యేగా పార్టీకి అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఆయన మృతి చెందడం చాలా బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నానన్నారు. భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు పాలకొండ్రాయుడు భౌతిక కాయాన్ని సందర్శించి ఘన నివాళులర్పించడం జరిగిందన్నారు. అనంతరం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... సుగవాసి పాలకొండ్రాయుడు మరణం రాష్ట్రానికే కాదు టిడిపికి తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నానన్నారు. సుగువాసి పాలకొండ్రాయుడు గతంలో బీసీల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేయడం జరిగిందన్నారు. ఆయన మరణించినప్పటికీ ఎల్లవేళలా మా గుండెల్లో ఉంటారన్నారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా టిడిపి పార్టీ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు టిడిపి ఇన్చార్జి చల్లా బాబు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వాసవి అమ్మవారి 4642 వ సంవత్సరం జయంతి పూజా కార్యక్రమాలు







- స్వర్ణకమలం, స్వర్ణముతో కూడిన వెండి చిలుకను మహిళా కమిటీ వారు దేవస్థాన కమిటీ వారికి సమర్పణ

జనసముద్రంన్యూస్, మే 7, కారంపూడి
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు బుధవారం జయంతి వేడుకల సందర్భంగా సుప్రభాత సేవ 18 ద్రవ్యములు అభిషేక కార్యక్రమాలు ఆర్యవైశ్య సంఘం, వాసవి మహిళా సంఘం వారందరూ కలిసి స్వర్ణ కమలమును మరియు గుండా అంజనీ దేవి వారి కుటుంబ సభ్యులు కలిసి స్వర్ణముతో కూడిన వెండి చిలుకను అమ్మవారికి బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా భక్తులచే మల్లెపూలతో లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించి మహిళలందరూ మన అమ్మకు మన సారే, 108 ప్రసాదములు మంగళ వాయిద్యాలతో శ్రీ వీర్ల అంకాలమ్మ తల్లి దేవాలయం నుండి ఊరేగింపుగా వచ్చి కన్యకాపరమేశ్వరి దేవాలయంకు విచ్చేసి అమ్మకు సమర్పించడం జరిగింది. అనంతరం అన్నప్రసాద భోజనాలు ఏర్పాటు ఆర్యవైశ్య సంఘం దేవస్థాన కమిటీ వారు ఏర్పాటు చేయడం జరిగింది. సాయంత్రం 5 గంటలకు మహిళా కోలాట సభ్యులు, విద్యుత్ దీపాలంకరణలతో, మంగళ వాయిద్యాలతో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరమ్మవారిని గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థాన కమిటీ అధ్యక్షులు మద్దు హనుమంతరావు మరియు పాలకవర్గం, వాసవి మహిళా కమిటీ అధ్యక్షురాలు ఇమ్మడిశెట్టి కోమలి మరియు పాలకవర్గం, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు సముద్రాల సాయి మరియు పాలకవర్గం మండలంలోని ఆర్యవైశ్య సభ్యులు మహిళా సభ్యులు తదితరులు అందరూ కూడా పాల్గొని కార్యక్రమాలు అన్ని జయప్రదం చేయడం జరిగింది.

# అర్హత కలిగిన పేదలు, రేషన్ కార్డులు అప్లై చేసుకోండి

- టీడీపీ రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫీ నాయక్.



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 7
రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం పేదలకు కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తున్నామని అర్హులైన ప్రతి ఒకరు అప్లై చేసుకోవాలని రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫీ నాయక్ ఒక ప్రకటనలో తెలియజేశారు.అధికారంలోకి వస్తే అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తామని ఆరోజు మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారు హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు.ఇచ్చిన మాటప్రకారం ప్రభుత్వం ఏర్పడిన 9 నెలలకే అర్హులైన పేదలికి కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుంది అని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకుని కార్డులు రాని వారికి కూడా ఈ కూటమి ప్రభుత్వం లో మంజూరు చేస్తాము అని తెలియ చేసారు.కొత్త రేషన్ కార్డులురేపటి(మే 8) నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది అని అన్నారు. సంక్రాంతి కానుకగా అర్హులకుమే లో కొత్త కార్డులు మంజూరు చేస్తాము అని తెలియచేసారు. గత వైసీపీ ప్రభుత్వంలో, ఉన్న రేషన్ కార్డులపైన జగన్ మోహన్ రెడ్డి ఫోటో వేసి కోట్లాది రూపాయలు ప్రజల సొమ్ము ఖర్చు చేశారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వంలో వచ్చే కొత్త కార్డులపై పాలకుల పేరు లేకుండా రాజముద్రతో జారీ చేస్తుంది అని తెలిపారు.

## భాధిత కుటుంబాలకు భరోసా సీఎం సహాయ నిధి. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి



పల్నాడు బ్యూరో జన సముద్రం న్యూస్, మే 7.
భాధిత కుటుంబాల పాలిట భరోసా సీఎం సహాయ నిధి అని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ. 7 లక్షలు విలువ చేసే సీఎంఆర్ఎఫ్ నగదు చెక్కులను భాదితులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉండి, హాస్పిటల్ బిల్స్ కట్టలేని పేదలకు కూటమి ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని ఆయన చెప్పారు. నియోజకవర్గం పరిధిలో దాదాపు 300 మందికి రూ. 4 కోట్లు విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ నగదు చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# ఎన్నో ఏళ్ళు గా చింతలపూడి ప్రజల సెంట్రల్ లైటింగ్ కల కలగానే మిగిలిపోయింది, కానీ ఇప్పుడు ఆ కల శాసన సభ్యుల సొంగ రోషన్ కుమార్ వారి ఆధ్వర్యంలో సాకారం కాబోతుంది....






జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే 7
చింతలపూడి నియోజకవర్గ యువ నాయకులు, శాసన సభ్యుల వారి దృఢ సంకల్పం తో నూతన హంగులతో రూపుదిద్దుకోబోతున్న చింతలపూడి సెంట్రల్ లైటింగ్ పనులకు మన శాసన సభ్యులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది, ఈ విషయం లో శాసన సభ్యుల వారు చూపించిన చొరవ మరువలేనిది అని, అతి త్వరలో నూతన హంగులతో ప్రారంభం కానున్న సెంట్రల్ లైటింగ్ ఇప్పుడు సాకారం కాబోతున్నందుకు కూటమి ప్రభుత్వానికి, శాసన సభ్యులకు చింతలపూడి ప్రజలందరం కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని ప్రజలయొక్క ఆనందాన్ని వెలిబుచ్చారు.

## కోడి కొండ చెక్ పోస్ట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



జనసముద్రం న్యూస్ చిలమత్తూరు (మే07)
చిలమత్తూరు మండల పరిధిలో కోడి కొండా చెక్ పోస్ట్ వద్ద మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో గురి అయినా కోడూరుకి చెందిన బి.మూర్తి అనే వ్యక్తి బైకుపై వెళ్తూ ప్రమాదుషత్తు డివైడర్ ఢీకొన్నాడు .ఈ ప్రమాదంలో మూర్తికి తీవ్రగాయాలు అయ్యాయి.జాతీయ రహదారి అంబులెన్స్ అక్కడికి చేరుకుని గాయపడిన వృత్తికి నిమిత్తం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కుటుంబ సభ్యులతో డాక్టర్ మాట్లాడుతూ భయపడాల్సిన పనిలేదు ప్రాణానికి ఏమి ప్రమాదం లేదు అన్నారు.

## ఎన్సిసి విద్యార్థులచే భారత హోంశాఖ ఇచ్చిన ఆదేశాల ప్రకారం సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ ను కళాశాల ఎన్సిసి అధికారిని లెఫ్టినెంట్ జి జీవన్ మౌనిక కళాశాల ప్రిన్సిపల్ వారి అనుమతితో నిర్వహించారు.



జన సముద్రం న్యూస్
చింతలపూడి ప్రతినిధి మే 7
ముందుగా ప్రస్తుత భారతదేశం యొక్క రక్షణ పరిస్థితుల గురించి వివరించి, యుద్ధ సమయాల్లో ఎన్సిసి విద్యార్థుల యొక్క బాధ్యతలను తెలియజేశారు. కార్గిల్ యుద్ధ సమయంలో ఎన్సిసి విద్యార్థులు అందించిన సేవలు గూర్చి గుర్తు చేశారు. డిజిటల్ పద్ధతి ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ని ఉపయోగించి మాక్ డ్రిల్ ను మరియు బ్లాక్ అవుట్ చేసే విధానాన్ని విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. అనధికారకంగా సాంకేతిక మాధ్యమాలలో వచ్చే తప్పుడు వార్తలు వల్ల ప్రజలు భయాందోళనలు చెందకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలని విద్యార్థులకు సూచించారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలను పాటిస్తూ ప్రజలందరూ అప్రమత్తంగా, సంసిద్ధంగా, ఐక్యతగా ఉండి సహకరించాలని పిలుపునిచ్చారు. బ్లాక్ ఔట్స్ మరియు మాక్ డ్రిల్ ను ఎన్సిసి విద్యార్థులచే కసరత్తు చేయించి తుది ఫలితంగా ఒక వీడియోను చిత్రీకరించారు. ఈ యొక్క వీడియోను భారత ప్రజానీకానికి చూపించడం ద్వారా వారందరికీ ఈ అంశాలపై అవగాహన కల్పించాలని దీనిని మనందరి బాధ్యతగా భావించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి విద్యార్థులు, కళాశాల బోటనీ అధ్యాపకులు వి మదన్ మోహన్ రావు పాల్గొన్నారు.

## పుట్టపర్తి విమానాశ్రయం నందు పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలి

### ఈనెల 9న పుట్టపర్తి విమానాశ్రయానికి ముఖ్యమంత్రి రాక:జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,మే 7:**

పుట్టపర్తి విమానాశ్రయం నందు పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు.బుధవారం పుట్టపర్తి విమానాశ్రయం నందు ఈనెల 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టపర్తి విమానాశ్రయం నుండి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ఉరవకొండ నియోజక వర్గంలోని వజ్రకరూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ముఖ్యమంత్రి పాల్గొంటారు.ముందస్తు ఏర్పాట్లపై విమానాశ్రమ నందు సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.విమానాశ్రయాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి పొరబాట్లు జరగకుండా జాగ్రత్తగా మీ విధులు నిర్వర్తించాలని తెలిపారు. ముఖ్యంగా



పోలీస్ శాఖ,ఆర్ అండ్ బి,హెల్త్,అగ్నిమాపక శాఖ, అంబులెన్సులుసిద్ధంగాఉండాలని తెలిపారు.

ఈ నెల 9వ తేదీన విజయవాడ విమానాశ్రయం నుండిబయలుదేరిఉదయంపుట్టపర్తివిమానాశ్రయాని కి 10.50 నిమిషాలకు చేరుకుంటారు. అక్కడి



నుంచిప్రత్యేకహెలికాప్టర్లోఉరవకొండనియోజకవర్గం బయలుదేరి వెళ్తారు.

ఈ కార్యక్రమంలో ఎస్పీ రత్న,ఆర్డీవో సువర్ణ, పుట్టపర్తి విమానాశ్రయ అధికారి లక్ష్మీనారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సుగవాసి పాలకొండ్రాయుడు చిత్రపటానికి కువైట్ లో సుగవాసి యువసేన కంచన రెడ్డిశేఖర్ ఆద్వర్యంలో ఘనంగా నివాళి అర్పించారు

**రాయచోటి జనసముద్రం న్యూస్,మే 7:**

సుగవాసి పాలకొండ్రాయుడు అనారోగ్యంతో బెంగుళూరు హాస్పిటల్ లో చనిపోయిన విషయం తెలుసుకొని ఆయన చిత్రపటానికి ఎన్నారై సుగవాసి అభిమానులు ఘన నివాళి అర్పించారు

రాయలసీమలో రాజకీయానికి పర్యాయపదం ,రాయచోటి ముద్దు బిడ్డ పెద్దాయన, రాజకీయ దురదరుడు, బడుగు బలహీన ఆశాజ్యోతి సుగవాసి పాలకొండ్రాయుడు మాజీ ఎమ్మెల్యే, ఎంపీ 6 న స్వర్గస్థులైన వార్త మమ్మల్ని తీవ్రంగా బాధించిందని సుగవాసి యువ సేన కంచన రెడ్డిశేఖర్ (సుండు పల్లి మండలం,ముడుం పాడు గ్రామం,కందల వాండ్ల పల్లి వాసి) తెలిపారు.

వారు రాయచోటిఅసెంబ్లీ మరియు రాజంపేట పార్ల మెంట్ పరిధి లో చేసిన అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమైనవి. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ నాటి తరం నుండి నేటి తరం వరకు ఆయన ఆదర్శనీయం



1978 లో జనతా పార్టీ ద్వారా రాజకీయ ఆరంగేట్రంచేసి తొలి ప్రయత్నం లో ఎమ్మెల్యే గా,1983 లో ఇండిపెండెంట్ ఎమ్మెల్యే గా,1984 లో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ ఎంపీ గా, 1999 లో మూడవ సారి ఎమ్మెల్యే గా,2004 ఎన్నికలలో ఎమ్మెల్యే గా రాయచోటి నియోజకవర్గం లో తనదైన శైలి లో క్రియాశీలక రాజకీయాలలో తనదైన ముద్ర వేసిన రాజకీయ దురందరుడు, ప్రజా నాయకుడు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఆణిముత్యం, రాయచోటి టైగర్ సుగవాసి పాలకొండరాయుడు ఆత్మ కు శాంతిని చేకూర్చాలని ఆ భగవంతుడిని పార్థిస్తూ.వారి కుటుంబ సభ్యులకు ఈ విషాద సమయంలో భగవంతుడు ఆదరణ మరియు ధైర్యాన్ని ప్రసాదించాలని అందరూ మనస్ఫూర్తిగా ప్రార్థించారు.


ఈ సందర్భంగా కువైట్లో (హవల్లీ ప్రాంతం)ఏర్పాటు చేసిన ఘన నివాళి కార్యక్రమంలో కంచన రెడ్డిశేఖర్,సహదేవా,నాగేష్,సాయిబాబా,బలిజపల్లి సేవ సంఘం అధ్యక్షులు రాజా,కొండమర్రి శ్రీహరి నాయుడు,గోళ్ల గురుమూర్తి నాయుడు ,నాగరాజ, మల్లికార్జున,బలరాం,మధుసూదన్,సైద్ వసి, సుబ్బ రాయుడు తదితరులు పాల్గొన్నారు. కొద్ది సమయం మౌనం పాటించి, పాలకొండ్రాయుడు సేవలను స్మరించుకుంటూ ఘన నివాళి అర్పించారు

## ప్రతీకారంలోనూ మానవత్వం చాటుకున్న ఇండియన్ ఆర్మీ : నక్షత్రపు ప్రసాదరావు

### ఆపరేషన్ సింధూర్ తో ఉగ్రవాదానికి భారత్ ఘాటైన జవాబు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 07:**

భారత సైన్యం "ఆపరేషన్ సింధూర్" కింద పాకిస్తాన్ మరియు పి.ఓ.కే.లోని ప్రధాన ఉగ్రవాద స్థావరాలపై సమర్థవంతమైన వైమానిక దాడి నిర్వహించింది. ఈ కీలక చర్య, దేశ భద్రతపై ఎలాంటి రాజీ లేదని, భారతదేశం శాంతిని పరిరక్షించేందుకు శక్తి ద్వారా సమాధానాన్ని చూపిస్తుందనే సంకేతాన్ని ప్రపంచానికి రుజువు చేసింది.'ఆపరేషన్ సింధూర్' పేరిట ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేపట్టిన మిషన్ పాక్ గుండెల్లో పరుగులు పెట్టిస్తోంది. ఉగ్రవాదులు కవ్వింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకున్నాం, దాడులు చేస్తున్నా సహించాం కానీ, కళ్లెదుటే కట్టుకున్న వాళ్లను కాల్చేసి, దిక్కున్నచోట చెప్పుకోమంటే ఏడుస్తూ ఎలా ఊరుకుంటాం?. నేల రాలిన ఆ కన్నీటి బొట్టు రగిలిపోయింది. అయిదోతనం తుడిచేస్తే నుదుటిన చెరిగిన ఆ సిందూరం విస్ఫోటనమైంది. రక్కసి



మూకలు నక్కి ఉన్న చోటును మృత్యుమేఘమై కమ్మేసింది. త్రివిద దళాల సాక్షిగా మిస్సైల్స్ రూపంలో దూసుకెళ్లి ఉగ్రమూకలను మట్టుబెట్టింది. వారి నెత్తురు చూశాకే దానిలోని వేడి చల్లారింది. ఇది ఇక్కడితో ముగిసిపోదని గట్టి హెచ్చరిక పంపింది. అమాయకులను చంపడం కాదు..

బాధ్యులను ఏరిపారేయడమే లక్ష్యమని భారత్ తన దెబ్బ రుచి చూపించింది. భారత ఆర్మీ యుద్ధంలోకి దిగాక మంచీచెడులు, న్యాయ అన్యాయాల మాట ఉండదు. రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాలే ఇందుకు నిదర్శనం. కానీ భారత్ ప్రతీకారంలోనూ మానవత్వాన్ని చాటింది. అత్యంత ఖచ్చితత్వం తో ఉగ్రమూకలను నేల కూల్చిందే తప్ప సామాన్య పౌరుల జోలికి పోలేదు. దీంతో భారత్ పై ప్రశంసలు కురుస్తున్నాయి. ప్రతి దేశ గర్వం, గౌరవం, రక్షణ, అక్కడి సైన్యంపై ఆధారపడి ఉంటాయి. భద్రతా బలగాలు ఎంత బలంగా ఉంటే ప్రజలు అంత సురక్షితంగా ఉంటారు. ఉగ్ర దాడికి ప్రతీకారంగా పాక్ పై స్ట్రైక్స్ చేసిన మన భారత్ ఆర్మీ జిందాబాద్ అని,జవాన్లకు మనం సెల్యూట్ చేయాల్సిందేనని, మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాదరావు బుధవారం విలేకరులకు తెలియజేశారు.

## అంజిరెడ్డి హాస్పిటల్లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..

### ఈఎస్ఐ వారికి కూడా వైద్య సేవలు ప్రారంభం: డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి

**జనసముద్రం న్యూస్ మాచర్ల, మే7,**

మాచర్ల న్యూస్: మాచర్ల పట్టణంలోని రామ టాకీస్ లైన్లో ఉన్న డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ లో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ శిబిరంలో 200 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈసీజీ, రక్త పరీక్షలు ఈ శిబిరంలో ఉచితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిడుగురాళ్ల, మాచర్ల, నరసరావుపేట పట్టణాలలో అంజిరెడ్డి హాస్పిటల్స్ ద్వారా పల్నాడు ప్రాంత ప్రజలే కాక దూర ప్రాంతాలనుండి కూడా వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు.

ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, ద్వారా



ఉచితంగా ఆరోగ్య సేవలు అందించినట్లు తెలిపారు. ఇప్పటినుండి ఈఎస్ఐ కార్డు ఉన్నవారికి కూడా ఉచితంగా వైద్య సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. దీని ద్వారా అన్ని రకాల ఆపరేషన్లు



ఉచితంగా చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ శిబిరంలో డాక్టర్ నవీన్,డాక్టర్ సాయి,డాక్టర్ భరత్,డాక్టర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక అభివృద్ధితోనే ఉపాధి :-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్ మే 7.**

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. మాచర్ల రూరల్ మండలం, రాయవరం నందు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఇండస్ట్రియల్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమం గురువారం జరగనున్న నేపథ్యంలో బుధవారం వెల్దుర్తి క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఆయన భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



మాచర్ల నియోజకవర్గం పారిశ్రామికంగా పురోగతి సాధించేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ఆయన అన్నారు. రాయవరం జంక్షన్ నందు ప్రభుత్వ రంగ సంస్థ ఏపీఐఐసీ ఆధ్వర్యంలో దాదాపు 7 ఎకరాల్లో అన్ని మౌలిక వసతులతో ఇండస్ట్రియల్ పార్క్ ను ఏర్పాటు చేసేందుకు గురువారం శంకుస్థాపన చేస్తున్నట్టుగా ఆయన వెల్లడించారు. చిన్న తరహా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఇండస్ట్రియల్ పార్కులో అతి తక్కువ ధరకు స్థలాలు కేటాయింపులుజరుగుతాయని, ఈ అవకాశాన్ని ఔత్సాహిక పారిశ్రామికవేత్త లు సద్వినియోగం చేసుకోవా లని కోరారు. ఎమ్మెల్యే జూలకంటి భేటీలో ఏపీఐఐసి జోనల్ మేనేజర్ డా. ఎం. ఎల్ నరసింహారావు, డిప్యూటీ జోనల్ మేనేజర్ మధు, డిప్యూటీ జోనల్ మేనేజర్ కృష్ణమోహన్ తదితరులు ఉన్నారు.

## ఆర్డిటిని రక్షించు కుందాం






**- కదిరి ఆర్డీవో ఏవో గురు ప్రసాద్ కి వినతి**

**- సిపిఐ -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరిప్ప**

**కదిరి,జనసముద్రం న్యూస్,మే 07:-**

సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరిప్ప మరియు వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆర్డిటిని రక్షించుకుందాం అనే కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం తరపున కదిరి ఆర్డీవో కార్యాలయం నందు ఏవో గురు ప్రసాద్ కి బుధవారం వినతి పత్రం అంద జేశారు.అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరిప్ప మాట్లాడుతూ గత కొన్ని శతాబ్దాలుగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో బడుగు బలహీన పేద వర్గాల తన సేవా కార్యక్రమాల్లో ఆర్డిటి ఆదుకున్నది ఇల్లు లేని బడుగు బలహీన వర్గాలకు ప్రజలకు సొంత గృహాలు నిర్మించారు. అంతే కాకుండా ఒంటరి మహిళలకు స్వయం ఉపాధి ద్వారా తమ జీవనాధారం కొనసాగించుటకు ఎంతో సహాయం అందించిది,అలాగే ప్రస్తుతం దేశంలో అత్యంత ఖరీదైన వైద్య సేవలను అందిస్తూ ఎంతోమంది ప్రాణాలు నిలబెట్టింది,వికలాంగులకు మానసిక దివ్యాంగులకు ప్రత్యేక స్కూల్లు,హాస్టల్స్ ద్వారా సేవలు అందిస్తోంది, అంతే కాకుండా పేద విద్యార్థులకి పై చదువులకు ఎంతోమంది ఉపాధి అవకాశాలు పొంది ఇంజనీర్లు, డాక్టర్లు అయ్యి ప్రజలకు సేవలు అందిస్తున్నారు.అలాగే గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు వ్యవసాయ కోసం డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు సబ్సిడీ ద్వారా ఇప్పించడంతో పాటు సోలార్ బోర్లు,మోటర్లు అందిస్తూ వ్యవసాయ అభివృద్ధికి తన వంతు కృషి చేసిందన్నారు.ఆర్డిటి సంస్థ గతంలో గ్రామీణ ప్రాంతాల్లో అనేక చోట్ల చెక్ డ్యాంలు నిర్మించి భూగర్భ జలాలను పెంపు దలకు ఎనలేని కృషి చేసింది.ఆర్ డి టి సంస్థ ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తూ ఆర్డిటి సమస్య ఉనికి ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కొన్ని విధానాలు వల్ల ఆర్డిటి వ్యవస్థ తను చేపడుతున్న సేవా కార్యక్రమాలు కొనసాగిం చేందుకు వీలు లేక పోవడంతో ఆర్డిటి వ్యవస్థ కనుమరుగయ్యే ప్రమాదం కనిపిస్తోందన్నారు.కావున పేద ప్రజలు పెన్నిధి ఆర్డిటి కాపాడుకునేందుకు తమ వంతు సహకారం అందిస్తున్న పేద ప్రజల మనోభావాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆర్డిటి సమస్యను కాపాడాలని సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం మరియు ప్రజా సంఘాలు కోరుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కౌన్సిల్ కొండయ్య,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఆదెప్ప, సిపిఐ నాయకులు వగ్గన గారి శ్రీనివాసులు,తిప్పన, భాస్కర్,బాబ్జాన్,రహీం, నరసింహులు,రవి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ వారి సహాయంతో మరుగుదొడ్లు నిర్మించుకోండి.

### కమిషనర్ మాచర్ల పురపాలక సంఘం




**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 7.**

మాచర్ల పురపాలక పరిధిలో సొంత గృహము కలిగి మరుగుదొడ్లు నిర్మించుకోలేని వారి కొరకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ వారు రూ.15000, మంజూరు చేయబడిందని కమిషనర్ తెలపడం జరిగింది. ఈ మౌలిక సదుపాయాలను వినియోగించుకోవాల్సిందిగా కమిషనర్ కోరడం జరిగింది.

ఈసబ్సిడీ కొరకుసంబంధితగ్రామ వార్డు సచివాలయంలో మౌలిక సదుపాయాల కార్యదర్శిని (ఎమినిటీస్ సెక్రెటరీ )సంప్రదించి దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరడం జరిగింది. ఈ సబ్సిడీ పొందుటకు వారికి సంబంధించిన బ్యాంకు బ్యాంకు పాస్ బుక్, ఆధార్ కార్డు, రేషన్ కార్డును వాటికి సంబంధించిన నకలను తో ది.12.05.2025 లోపు సమర్పించవలసిందిగా కోరడమైనది.

## భారత ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆపరేషన్ సిందూర్ కార్యక్రమం విజయవంతం

**జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి**



దొనకొండ బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు రోడ్డ వెంకట్రావు యాదవ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలియజేశారు. వెంకట్రావు మాట్లాడుతూ

మన సైన్యం యొక్క అప్రతిహత శక్తి ఆపరేషన్ సిందూర్ తో పీవోకే పాకిస్తాన్ లోని 9 ఉగ్రవాదుల శిబిరాలను నాశనం చేసి శాంతి భద్రతలకు భంగం కలిగించే వారికి తగిన సమాధానం ఇచ్చింది ,మన నేలను కాపాడే మన దీర జవాన్లుకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి స్ఫూర్తిదాయక నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు, భారతమాతకి జై అంటూ గ్రామస్థాయి నుంచి దేశ స్థాయి వరకు ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలని, దేశం పట్ల గౌరవం పాకిస్తాన్ ని ప్రేమించే వారిని ఇకనైనా కఠినంగా శిక్షించాలని కోరారు.

## అధికారిక లాంచనాలతో సుగవాసి పాలకొండ్రాయుడు గారి అంత్యక్రియల నిర్వహణ..జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి, జనసముద్రం న్యూస్ మే 07:**

రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు మరియు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజంపేట మాజీ ఎంపీ మరియు రాయచోటి మాజీ ఎమ్మెల్యే పాలకొండ్రాయుడు అంత్యక్రియల నిర్వహణ అధికారిక లాంచనాలతో గురువారం ఉదయం 09:00 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రాయచోటి మాజీ ఎమ్మెల్యే సుగువాసి పాలకొండ్రాయుడు మంగళవారం ఉదయం మరణించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆయన అంత్యక్రియలను అధికారిక లాంచనాలతో గురువారం ఉదయం నిర్వహించేందుకు కావలసిన ఏర్పాట్ల కోసం జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మరియు ఇతర అధికారులకు వివిధ సూచనలను చేసినట్లుగా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు




**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ మే 6**

ఒంటిమిట్టలో వెలసినశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి "జయంతి" వేడుకలు బుధవారం రోజున అంగరంగ వైభవంగా జరిగాయివాసవి మాత పుట్టినరోజు వేడుకలు ఒంటిమిట్ట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సోమిశెట్టి మనోహర్ బాబు ఆధ్వర్యంలో జరిగే పూజా కార్యక్రమం వివరాలు..

ఉదయం: 6:00గంటలకు వాసవి మాత సుప్రభాత సేవ జరిగింది

8:00గంటలకు 108 కలశములతో కన్యకలు,





సుమంగళి మహిళలతో జలాభిషేకం నిర్వహించారు

9:00గంటలకు పంచామృత అభిషేకం చేశారు

11:00 గంటలకు వాసవి మాత సహస్ర నామార్చన తదుపరి తీర్థ ప్రసాద వినియోగం జరిగింది

6:00 గంటలకు వాసవి కన్యకా పరమేశ్వరి దేవి గ్రామోత్సవం తర్వాత మంత్రపుష్పం,దశ హారతులతో తీర్థ ప్రసాద వినియోగం జరిగింది ఒంటిమిట్ట గ్రామ ప్రజలు మరియు ఆర్యవైశ్య సభ్యులు,కుటుంబ సమేతంగా వాసవి మాత జయంతి వేడుకలలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పాత్రులయ్యారు

## సెమీ ఫైనల్స్ లో గెలిచి ఫైనల్స్ కు చేరిన టీం ఎస్ ఆర్ కె కాంగ్రతులషన్స్ తో టీం ఎస్ ఆర్ కె

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే 7**

లింగపాలెం మండలం వేములపల్లి లో జరుగుతున్న టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో ముందుగా టాస్ గెలిచిన టీం ఎస్ ఆర్ కె బ్యాటింగ్ ఎంచుకొని 12 ఓవర్స్ కు 8 వికెట్స్ నష్టపోయి 141 పరుగులు చేశారు, ఆతరువాత బ్యాటింగ్ చేసిన టీం వేములపల్లి 11 ఓవర్స్ లో 9 వికెట్ల నష్టానికి 62 పరుగులు చేసి టీం ఎస్ ఆర్ కె కు విన్నింగ్ ఇచ్చేసినారు, దీంతో టీం ఎస్ ఆర్ కె ఫైనల్స్ కు చేరింది.

ఈరోజు మాత్రం టీం ఎస్ ఆర్ కె మాత్రం చాలా చక్కటి ఆటను కనబరచింది, ఫీల్డింగ్, బౌలింగ్ మరియు బ్యాటింగ్ లోను మంచి ప్రతిభ కనబరచింది, అటు టీం వేములపల్లి కూడా పోటీగా ఆడింది.



ఈ మ్యాచ్ ను చూడడానికి వచ్చి ఇరు జట్టులను ప్రోత్సహించిన కూటమి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, టెన్నిస్ క్రికెట్ బాల్ టోర్నమెంట్ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు.

## తెలంగాణ ఉద్యమ కారుడు రెంటాల బుచ్చిరెడ్డి చిత్రపటానికి. నివాళులర్పించిన సింగిల్ విండో చైర్మన్.



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ మే 7**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో తెలంగాణ ఉద్యమ కారుడు బయ్యారం మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు రెంటాల బుచ్చిరెడ్డి కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించినారు. అందులో భాగమే ఈరోజు జరుగుతున్న వారి దశదిన కర్మలకు బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి హాజరై రెంటాల బుచ్చి రెడ్డి చిత్ర పటానికి పూలతో నివాళులు అర్పించారు. వారితో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పులశ్రీనివాస్,బయ్యారంమండలఅఖిలపక్షనాయకులు మండ రాజన్న, ముల్కూరి జగ్గన్న, బిళ్ళకంటి సూర్యం, కంబాల ముసలయ్య, నంబూరి మధు,నామ బాబురావు, అంగిరేకులనాగేశ్వరరావు,కళింగరెడ్డి,మాజీ ఎంపీటీసీలు బానోత్ మోహన్ జీ, జక్కుల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగము ఆవశ్యకతపై వర్క్ షాప్

**జనసంద్రంన్యూస్,కూకట్పల్లి ప్రతినిది,మే 8:**

కూకట్పల్లి రాజ్యాంగ ఫలాలు అందరికీ అందడం లేదు దేశంలో అధికారంలో ఉన్న ఏ ఒక్క పార్టీ రాజ్యాంగాన్ని అమలు పరచడంలేదు ప్రతి పార్టీ రాజ్యాంగ సవరణలు మీద దృష్టి తప్ప అమలు చేయడంలేదు....ఆవేదన వ్యక్త పరిచిన కవులు,కళాకారులురాజ్యాంగం ఆవశ్యకత వంటి గొప్ప కార్యక్రమం చేపట్టిన దరువు అంజన్న కు వక్తల అభినందనలు కూకట్ పల్లి. తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో,తెలంగాణ కలాల గళాల వేదిక చైర్మన్ దరువు అంజన్న ఆధ్వర్యంలో ,కూకట్ పల్లి చిత్తారమ్మ ఫంక్షన్ హాల్ లో ,భారత రాజ్యాంగము ఆవశ్యకత పై వర్క్ షాప్ నిర్వహించారు,ఈ కార్యక్రమానికి కవులు ,కళాకారులు,పాత్రికేయులు ,పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

అనంతరం వక్తలు మాట్లాడుతూ, రాజ్యాంగం ఆవశ్యకత అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహిస్తున్న కవి గాయకులు దరువు అంజన్న ను అభినందిస్తూ,

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత ప్రజల అభ్యున్నతికై రచించిన రాజ్యాంగం వల్ల భావ ప్రకటన స్వేచ్ఛ మనకు లభించిందని,కానీ ప్రస్తుతం దేశంలో పూర్తి స్థాయిలో రాజ్యాంగం అమలు జరగడం లేదు అని,రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు,జరిగితే, సమానత్వం



,సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి ఉండేవారని, కులాలు ,మతాలు అంటూ విద్వేషాలతో జీవిస్తున్నారని,ఇన్నేళ్ల స్వతంత్ర భారతంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ రాజ్యాంగం అమలుకు పూర్తి స్థాయిలో కృషి చేయడం లేదని తెలిపారు, ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు, పాశం యాదగిరి,బత్తుల సిద్దేశ్వర్ పటేల్,ఆస్కాని మారుతి సాగర్,సృజన హాస్పిటల్ డైరెక్టర్ విజయ్,కవి గాయకులు జిలకర శ్రీనివాస్,సొంటి రెడ్డి పున్నా రెడ్డి,గడ్డమీది బాల్ రాజ్,సి పి ఎం నాయకుడు ఉమా మహేష్, అంజి బాబు, కవులు ,కళాకారులు ,పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ బాధిత మహిళల ప్రతీకారానికి చిహ్నామే ఆపరేషన్ సింధుర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**జనసముద్రం న్యూస్ ,కూకట్పల్లి ప్రతినిధి ,మే 8**

పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది భారతీయులను ఉగ్రవాదులు అతి కిరాతకంగా చంపిన విషయం విదితమే. ఈ దాడిలో కేవలం పురుషలను మాత్రమే చంపి మహిళలకు వారి పసుపుకుంకుమలు దూరం చేసారు. ఈ బాధిత కుటుంబాలకు న్యాయం చేసేందుకు రంగంలోకి దిగిన భారత సైన్యం వారి నుదిటిన ఏ సింధూరాన్నైతే చెరిపేశారని ఉగ్రవాదులు విర్రవీగారో వారి మనుగడనే లేకుండా 'ఆపరేషన్ సింధూర్' పేరుతో భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా పాక్ ఆక్రమిత కశ్మీర్తో పాటు పాకిస్థాన్లోని ఉగ్రవాదుల స్థావరాలపై మెరుపు దాడులు చేసి విజయవంతంగా ధ్వంసం చేసిన సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హోటల్ చౌరస్తాలో డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ మరియు డివిజన్ నాయకులతో కలిసి భారత్ మాతాకి జై, పాకిస్తాన్ డౌన్ డౌన్ నినాదాలతో టపాసులు కాల్చి సంబురాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉగ్రవాదుల కవ్వింపు చర్యలకు చూస్తూ ఊరుకున్నాం,

దాడులు చేస్తున్నా సహించాం.. కానీ కళ్లెదుటే కట్టుకున్న వాళ్లను కాల్చేసి దిక్కున్నచోట చెప్పుకోమంటే ఎలా ఊరుకుంటాం..ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన ప్రతీ మహిళ ప్రతీకారానికి చిహ్నంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా నిర్వహించిన ఇండియన్ ఆర్మీకి జోహార్లు అని అన్నారు. ఉగ్రవాదుల పేహల్గామ్ దాడికి కౌంటర్గా ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధుర్ విజయవంతం అయిన సందర్భంగా ఆల్విన్ కాలనీ లో పెద్ద ఎత్తున సంబరాలు చేపట్టాం అని తెలియచేసారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, మైనారిటీ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తురకల మద్దికుంటలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన దినోత్సవం

**జనసముద్రం : మే 7 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)**

పెద్దపల్లి మండలంలోని తురకల మద్దికుంట గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన దినోత్సవ కార్యక్రమం బుధవారం రోజు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పూజా దీపోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## పియం సూర్య ఘర్ పథకానికి జిల్లా లక్ష్యం 65000 దరఖాస్తులు స్వీకరించాలి:జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,మే 07:**

పియం సూర్య ఘర్ పథకానికి జిల్లా లక్ష్యం 65000 దరఖాస్తులు స్వీకరించాలని లక్ష్యం గా ప్రణాళికలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పంచాయతీ,ఉపాధి పనులు,పీఎం సూర్య ఘార్ వివిధ పథకాల అమలు తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

పియం సూర్య ఘర్ పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు

ఎస్సి,ఎస్టి లబ్దిదారులకు కేంద్ర ప్రభుత్వం 60వేల రూ.లు, రాష్ట్ర ప్రభుత్వం 55 వేల రూ.లను సబ్సిడీగా అందించి నూరు శాతం ఉచితంగా అందిస్తుందని తెలిపారు.వారి అవసరాలకు వినియోగించు కోగా మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు అందిస్తే యూనిట్ కు 2రూ.ల 90 పైసలు వంతున చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రస్తుతం ఎస్టీ, ఎస్సిలకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని,ఈ పథకం అమలుతో వారికి



మరింత ప్రయోజనం కలుగు తుందన్నారు.అదే బిసి వర్గాలకు అయితే 2కిలో వాట్ కు కేంద్రం 60 వేల రూ.లు, రాష్ట్ర ప్రభుత్వం 20 వేలు అందించనుండగా మరో 35 వేల రూపాయలను లబ్దిదారులు బ్యాంకు ద్వారా రుణం పొంది 5ఏళ్ళ కాలపరిమితితో తిరిగి చెల్లించ వచ్చని అన్నారు.ఇళ్ల కప్పులపై సోలార్ ప్యానల్ ను ఏర్పాటు చేయడానికి 40% వరకు ప్రభుత్వం రాయితీస్తుందని తెలిపారు.

ఎమ్మెల్యేలు,ఆర్డిఓలు,నియోజకవర్గప్రత్యేకఅధికారులు, డిఇఇలు, తహశీల్దార్లు,ఎపిఎం, ఎంఇపిఎంఎ మరియు బ్యాంకర్లతో సమన్వయం చేసు కోవాలని ఎస్ ఈ ఏపీ ఎస్ పీడీసీఎల్ ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు చేసు కోవాలని తెలిపారు.జిల్లా స్థాయి,



నియోజక వర్గ స్థాయిలో సమావేశంలో నిర్వహించు కోవాలని తెలిపారు.పరిశ్రమలు మరియు ఎన్ హెచ్ ఎస్ ఎస్ భూసేకరణ ప్రాజెక్టులు అధిక ప్రాధాన్యత గల కార్యకలాపాలు.ఫైళ్లలో ఏ దశలోనూ ఆలస్యం ఉండరాదని తెలిపారు.

పీడీడిడబ్ల్యూఏఎమ్ ఏ ఆధ్వర్యంలో పశువుల తొట్టిలు, ఫారం పాండ్స్, పశువుల షెడ్లు నిర్మాణాలు త్వరితగతినపూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఈ సంపత్ కుమార్, సోలార్ అధికారి వివేక్,డిపిఓ సమత,డిడబ్ల్యూఎంఏ పిడి విజయేంద్ర ప్రసాద్,గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ మే 7**

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించినారు . స్వస్తిశ్రీ వైశాఖ శుద్ధ దశమి రోజున వాసవి దేవి జన్మించిన సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఉదయంతాటిపాముల నరసింహమూర్తి దుర్గాప్రసాద్ కౌశిక్ నాని ఆధ్వర్యంలో అమ్మవారికి గంగాజలం ఆవుపాలు గంధం సింధూరం కొబ్బరి నీళ్లతో ఆవు నెయ్యితో దేవాలయంలోని అమ్మవారికి ఉత్సవ విగ్రహానికి అభిషేకాలు నిర్వహించినారు .

అనంతరం భక్తులు ఈ అభిషేకాల్లో పాల్గొన్న దేవాలయంలోని అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేయగా తలనంతరం భక్తులకు అర్చనలు నిర్వహించినారు. దేవాలయంలో అమ్మవారి జండా ఆవిష్కరణ చోడవరపు మోహన్ రావు ఎగరవేసినారు



11 గంటలకు మహిళలకు కుంకుమ పూజలు నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో సుమారు మహిళలు 500 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం సామూహిక భోజనాలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో చౌడవరపు ప్రమోద్ ఇమ్మడి రవి,



సోమా రత్న శేఖర్, చంద్రుడు వేమిశెట్టి కిషోర్ పల్లె పోతుల లక్ష్మీనారాయణ వేమిశెట్టి ఏకాంబరం జంగాల విజయ్ సదా శివుడు ఈగ శీను మాలే యోగేశ్వర్ రావు నాళ్ళ వేణుగోపాల్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జయహో..భారత్ “ఆపరేషన్ సింధూర్” చారిత్రాత్మక నిర్ణయం

- ఉగ్రవాద శాశ్వత నిర్మూలన మన లక్ష్యం
- భారత సైన్యానికి.. సైన్య అధికారులకు కృతజ్ఞతలు
- పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.07)**
**జనసముద్రం న్యూస్ పీర్జాదిగూడ:-**

జమ్మూ కాశ్మీర్ పహాల్గం ఉగ్రదాడిని తిప్పికొడుతూ భారత సైన్యం ఉగ్రవాద స్థావరాలపై చేసిన “ఆపరేషన్ సింధూర్” సూపర్ సక్సెస్ అయిన నేపథ్యంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి స్పందిస్తూ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిర్మూలించేందుకు భారత ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని,భారత సైన్యం యొక్క వీర,పరాక్రమాలకు ఇది నాంది అని,సుమారు 25 మంది హిందువులను లక్ష్యంగా విచక్షణారహితంగా చంపిన ఉగ్రవాదులకు,దాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ ద్వారా 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి భారత దెబ్బను పాకిస్తాన్ కి రుచి చూపించిందని,సామాన్య



ప్రజలకు ఎలాంటి నష్టం లేకుండా మొన్న సైన్యం చేసినఈఆపరేషన్విశ్వవ్యాప్తంగా భారత్ గొప్పతనాన్ని ఔన్నత్యాన్ని మరోసారి చాటి చెప్పిందని,ఇదే స్ఫూర్తితో ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిర్మూలించేందుకు మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవాలని యావత్ భారత




ప్రజలు ఒక్కటై భారత సైన్యానికి,భారత ప్రభుత్వానికి అండ దండగా ఉంటారని,భవిష్యత్తులో ఉగ్రవాదం అనే ఊసే లేకుండా చేసే విధంగా భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి రవి అన్నారు.

అదేవిధంగా ప్రతి భారతీయుడు అప్రమత్తంగా ఉంటూ,మన భారత సైన్యానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేస్తూ ఉగ్రదాడిలో బలైన అమరులకు మరోసారి నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నారు.

## మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కృషి ఫలితం ప్రధాన రోడ్ల మమహర్ధశ

### ఎచ్ఎండిప నుండి 33 కోట్ల నిధుల విడుదల ప్రధాన రోడ్లను పరిశీలించిన ఎచ్ఎండిప,మున్సిపల్ అధికారులు,నాయకులు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (మే.07)**
**జనసముద్రం న్యూస్**

బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కృషి ఫలితంగా బోడుప్పల్ కు మహర్ధశ పట్టింది.బోడుప్పల్ ప్రధాన రోడ్లను సుందరీకరణ చేయడానికిఎచ్ఎండిఏఅధికారులుసంసిద్ధమైయ్యారు. ఎచ్ఎండిఏ నుండి 33 కోట్ల నిధుల విడుదల చేశారు.బుధవారం రోజున బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ లోని ప్రధాన రహదారులను ఎచ్ఎండిఏ ఈఈ శ్రీనివాస్,ఎచ్ఎండిఏ ఏఈ విశ్వతేజ,బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ శైలజ,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో కలిసి పరిశీలించారు.త్వరలో రోడ్డు పనులు ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ నగర డీఈఈ చిరంజీవి,ఏఈ,మాజీ కార్పోరేటర్లు కొత్త చందర్ గౌడ్,కుంభం కిరణ్ కుమార్ రెడ్డి,భూక్య



సుమన్ నాయక్,చీరాల నర్సింహ్మా,నాయకులు పులకండ్ల జంగారెడ్డి పాల్గొన్నారు.

**పనుల వివరాలు :**

1.వరంగల్ జాతీయ రహదారి నుండి బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం వరకు గల ప్రధాన రహదారి వెడల్పు మరియు బిటి రోడ్డు కొరకు 4కోట్ల 70లక్షలు,2.మున్సిపల్ కార్యాలయం నుండి



చెంగిచెర్ల చింతల చెరువు వరకు రహదారి వెడల్పు మరియు బిటి రోడ్డు కొరకు 14కోట్ల 60లక్షలు,3.అంబేద్కర్ విగ్రహం నుండి చిలుకానగర్ వరకు రహదారి వెడల్పు మరియు బిటి రోడ్డు కొరకు 10కోట్ల 45 లక్షలు,4.మల్లిఖార్జున స్వామి దేవాలయం నుండి మల్లాపూర్ రహదారి వెడల్పు మరియు బిటి రోడ్డు కొరకు 4కోట్ల 70లక్షలు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతోత్సవం

**కోడంగల్ మే 7 జనసముద్రం న్యూస్.**

కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని నగరేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవాన్ని ఆర్యవైశ్యులు తమ కుల దైవ మైన మాత జయంతోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు .

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు .

నగరేశ్వర దేవాలయంలో మొదటగా శివునికి రుద్రాభిషేకం నిర్వహించి అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం కుంకుమార్చన, అష్టోత్తరం , అష్టోత్తర శతనామావళి నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నవితరణ గావించారు . కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కటకం శివకుమార్ గుప్తా , కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా, కొత్త ఎల్లయ్య గుప్తా , ఈశ్వరయ్య గుప్తా , మైలారం నారాయణగుప్త, అన్నారం రామానంద్ గుప్తా , ఆకుల ప్రవీణ్ గుప్తా , అన్నారం మురళి గుప్తా , కోక్కల్ల చందు గుప్తా , చిదిరి వినోద్ కుమార్ గుప్తా , చిదిరి వీరు తో పాటు ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు మమత , అనిత, హైమావతి , శ్రీదేవి , గాయత్రి , ప్రసన్న, తదితర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్




**జనసముద్రం న్యూస్ జైపూర్ మే 7:**

జైపూర్ మండలంలోని గంగిపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను బుధవారం రోజున మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలించారు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జైపూర్ మండలంలోని గంగిపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నట్లు, ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టాలని, లబ్ధిదారులకు సూచించారు, వారి వెంట జైపూర్ ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు, హౌసింగ్ ఏఈ కాంక్ష, గంగిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిఎ , సత్యనారాయణ ఉన్నారు

# రైతుల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం - వైయస్సార్

**- దళారీలకు స్వర్గధామం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో దిన దిన గండంగా మారిన రైతాంగం పరిస్థితి**
**- బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.07)జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మండలంలోని ఎదిలాబాద్ వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అరికారులు మరియు కాంగ్రెస్ నేతల అలసత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన...భూమిని చీల్చి అనేక ప్రకృతి విపత్తులను క్రిమి కీటకాలను ఎదుర్కొని పంటను పండించిన రైతన్నకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వం ప్రతిసారి దొంగబుద్ధిని ప్రదర్శించడం పరిపాటిగా మారింది.

పూర్తిగాఎండబోసినవడ్లనుమళ్లీమళ్లీ ఎండబోయాలని చెబుతూ పంట కొనుగోలు మాత్రం జాప్యం చేస్తున్న అధికారులు చోద్యం చూస్తున్న అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు.ఈ తీవ్ర జాప్యం వల్ల అకాల వర్షాలకు వడ్లు తడుస్తూనే ఉన్నాయి.మళ్లీ వాటిని యంత్రాల ద్వారా ఆరబెట్టాలనే ప్రభుత్వ నిబంధన అధికారుల ఆదేశాలు మతిలేనివి.పంట కొనుగోలను ఎగవేసే దుర్బుద్ధి జాప్యం వల్ల నీరసించిన రైతన్న దళారులకు తన శ్రమను తక్కువ రేటుకే అమ్ముకునేలా అధికారుల చర్యలు కనిపిస్తున్నాయి.

ఇప్పటికైనా కళ్ళు తెరిచి రైతన్నల కష్టాన్ని సరైన విలువ మద్దతు ధర చెల్లించి తక్షణమే కొనుగోలు చేయాలన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**జనసముద్రం న్యూస్ వెంకటాపురం మే 7:**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ జిల్లాలోని వెంకటాపురం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన ప్రారంభోత్సవం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు పేదవాళ్ళకి ఇవ్వాలని పూరి గుడిసెలో ఉన్న వాళ్లకు ప్రతి ఒక్కరికి ఇల్లు వస్తాయని మొదటి విడతగా 3500 ఇండ్లు నిర్మాణం కార్యక్రమంలో పేదవాళ్లలో బహు పేదవాళ్లు కు ప్రతి ఇంటికి ఐదు లక్షల చొప్పున నాలుగు విడతలగా బేస్ మట్ట కట్టడంతో లక్ష రూపాయలు ఇస్తారు, కిటికీ లెవెల్ కట్టడంతో ఒక లక్ష 25000 వేలు, స్లాబ్ ఎయ్యడంతో లక్ష 75000 చొప్పున పూర్తిగా కట్టినంక లక్ష రూపాయలు ఇస్తానని పొంగులేటి శ్రీనివాస్ చెప్పడం జరిగినది.




ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్ల వెంకట్రావు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ,బాలసాని లక్ష్మీ నారాయణ, చిడెం మోహన్ రావు, మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ పలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం నేపథ్యంలో బీబీనగర్ లో సంబరాలు

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.07)**
**జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విజయవంతంగా ఉగ్రవాద శిబిరాలపై నిర్వహించిన "ఆపరేషన్ సింధూర్" నేపథ్యంలో బీబీనగర్‌లో సంబరాలు జరిగాయి.భారత వైమానిక దళానికి జైకారాలు పలుకుతూ బీబీనగర్ యువత పట్టణం పొడవునా పటాకులు పేల్చి ఆనందోత్సవాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి తారుణ్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించారు.ఆయనతో పాటు పొట్ట నవీన్ కుమార్,డి.శ్రీధర్,మాజీ ఎంపిటిసి దసమోని వెంకటేష్,కాడెం పాండు,సుదర్శన్,గణేశ్,చెవుగోని విజయ్,బాలూ నాయక్,రవి బి మాజీ వార్డు మెంబర్,విశ్వనాథ్ గౌడ్,మహేష్,శ్యాం,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.వీరందరూ దేశ రక్షణ కోసం ప్రాణాల్ని పణంగా పెట్టి శత్రు శిబిరాలను ధ్వంసం చేసిన భారత వాయుసేనకు తమ కృతజ్ఞతను మరియు గర్వాన్ని వ్యక్తపరిచారు.




# వైభవంగా శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు




**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.07)జనసముద్రం న్యూస్**

మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని కేశవరంలో వెలిసి ఉన్న శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రోజున కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.

నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి టిపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ గారు,పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులతో కలసి హాజరై స్వామివారినిదర్శించుకుని,తీర్థప్రసాదాలుస్వీకరించినారు. వారితో పాటు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బోంగునూరి శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిపేట్ శ్రీనివాస్, మూడు చింతలపల్లి మాజీ వైస్ యంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు గోనె మహేందర్ రెడ్డి,మాజీ యంపిటిసిలు గోనె హనుమంత్ రెడ్డి,అఖిలేష్ రెడ్డి,మాజీ సర్పంచ్ దోసకాయల వేంకటేశ్, మాజీ ఉప సర్పంచ్లు వంగా లక్ష్మా రెడ్డి,గడ్డం రమేశ్, తుంకి రమేశ్,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మే 7 మెదక్ జిల్లా**

చిన్న శంకరంపేట మండలం జంగా రాయి గ్రామంలో చౌ టకూరి బాలమణి అనారోగ్యం గాంధీ హాస్పిటల్ లో మృతి చెందిన విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి 5000. రూ. ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు రాజన్న గారి ఆధ్వర్యంలో మాజీ ఏఎంసి డైరెక్టర్ బందెల ప్రభాకర్ విలేజ్ ప్రెసిడెంట్ గడ్డం సురేష్ చౌ టకూరి శ్యామ్ చౌ టకూరి సిద్ధిరాములు మూతిరాం నాగేష్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ బందెల సుధాకర్ పాల్గొన్నారు



94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

# 5 త్ ఫేస్ కాలనీ ప్రజా సమస్యల పై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

**జనసముద్రం న్యూస్,కూకట్పల్లి ప్రతినిధి,మే 8**

కూకట్‌పల్లిలోని కెపిహెచ్బి డివిజన్ 5 త్ ఫేస్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ సొసైటీ వారు కాలనీలో ఎదుర్కొంటున్న పలు మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారానికై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులతో కలిసి మల్కాజ్గిరిఎంపీశ్రీఈటెలరాజేందర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఎంపీ ఈటెల రాజేందర్ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు తక్షణమే సిఫార్సులు చేశారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ముక్కంటి, ప్రధాన కార్యదర్శి అనంత్ రెడ్డి, సభ్యులు వివి రావు, డివిఎస్ రాజు, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
Telugu Daily
जनसमुद्रम न्यूज Janasamudram News జన సముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

# వృద్ధురాలికి చేయూత



**జన సముద్రం న్యూస్ జైపూర్ మే 7:**

జైపూర్ మండలం ఇందారం గ్రామంలో వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు సంయుక్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అదే క్రమంలో స్థానిక గ్రామానికి చెందిన నిరుపేద పల్ల బూదమ్మ దీనిని స్థితిని చూసి రూ 5000 ఆర్థిక సాయంతో పాటు 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా మిల్టింగ్ హాట్స్ సేవ సంస్థ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ పేదలకు అణగారిన వర్గాలకు సామాజిక సేవలను అందించడమే సంస్థ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. సేవాదళం ఆర్గనైజేషన్ అధ్యక్షుడు హరి ప్రసాద్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో పేదవారికి సహాయ అందించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.సహాయం అందుకున్న పిల్ల బూదమ్మ స్వచ్ఛంద సేవ సంస్థల సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల గాండ్ల కుల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు హరితేజ, స్థానిక ఆర్ఎంపి డాక్టర్ రవికిరణ్, పల్ల రాజబాబు, జర్నలిస్ట్ రాజశేఖర్, పాల్గొన్నారు.

# జిల్లాలో నియోజకవర్గాల అభివృద్ధిపై..గుడివాడలో సమీక్షా సమావేశం.

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మే.07.**

కృష్ణాజిల్లాను సువర్ణ జిల్లాగా మారుస్తాం.... మంత్రులు వాసంశెట్టి సుభాష్, కొల్లు రవీందర్ జిల్లాలో నియోజకవర్గాల అభివృద్ధిపై....గుడివాడలో సమీక్షా సమావేశం..

నియోజకవర్గాల సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువచ్చిన.

ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా.

ప్రాముఖ్యత కలిగిన గుడివాడ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

రివ్యూ సమావేశాలతో నియోజకవర్గాల సమస్యలు పరిష్కారం అవుతాయి.... ఎమ్మెల్యేలు కుమార్ రాజా, కృష్ణ ప్రసాద్

ఎంతో ప్రాముఖ్యత కలిగిన కృష్ణాజిల్లాను.... కూటమి ప్రభుత్వంలో సువర్ణ జిల్లాగా అభివృద్ధి చేస్తామని ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

కృష్ణాజిల్లాలోని నియోజకవర్గాల అభివృద్ధిపై గుడివాడ ఆఫీసర్స్ క్లబ్లో..... ఇంచార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కొల్లు రవీంద్ర నేతృత్వంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్.... పాల్గొని తమ నియోజకవర్గాల్లోని సమస్యలు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు.

ముఖ్యంగా గుడివాడ నియోజకవర్గంలో రోడ్లు, కాల్వలు, ఇతర ప్రధాన సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువచ్చిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..... నియోజకవర్గంలో ఆక్వా రైతుల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.

గుడివాడ ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించడమే కాకుండా...అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యేలా మంత్రులు సహకరించాలని

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు.

అనంతరం ఎమ్మెల్యేలు కృష్ణ ప్రసాద్, కుమార్ రాజా, తమ నియోజకవర్గాల్లోని సమస్యలు మంత్రులు దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ మీడియాతో మాట్లాడుతూ..... 11 నెలల కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి మరియు



సంక్షేమం సమపాళ్లలో జరుగుతుందన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 49 వేల కోట్ల నిధులతో ప్రత్యేకంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మంత్రి సుభాష్ వివరించారు. ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణంలో మనమందరం భాగస్వామ్యం కావాలని మంత్రి సుభాష్ పిలుపునిచ్చారు.

**మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ...**

కృష్ణాజిల్లా సమగ్ర అభివృద్ధికే సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోనీ నియోజకవర్గాల సమస్యలపై దృష్టి పెట్టామన్నారు. కొన్ని కారణాలతో కొందరు సభ్యులు హాజరు కాలేదని రవీంద్ర వివరించారు. ప్రజలకు నష్టం కలిగించే ఏటువంటి కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రోత్సహించదనీ. ప్రజా శ్రేయస్సే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి రవీంద్ర ఉద్ఘాటించారు. ముఖ్యంగా జిల్లాలోని ఏడు నియోజకవర్గాల సమస్యల పరిష్కారం.. రైతుల సంక్షేమానికి తాము అన్ని విధాలా కృషి చేస్తున్నామని మంత్రి రవీంద్ర పేర్కొన్నారు.

**ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ**

జిల్లాస్థాయి సమావేశంలో... తమ సమస్యలు చెప్పుకునే అవకాశం వచ్చిందన్నారు. ఐదు ఏళ్లుగా నియోజకవర్గంలో నాశనమైనా వ్యవస్థలను గాడిలో పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా రోడ్ల అభివృద్ధి, ఆక్వా రైతుల సంక్షేమం, రైతాంగ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని పలు అంశాలను మంత్రులదృష్టికితీసుకువెళ్లానని రాము పేర్కొన్నారు.

**పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ...**

సమావేశంలో తమ నియోజకవర్గంలోని సమస్యలను మంత్రులు దృష్టికి తీసుకు వచ్చినట్లు చెప్పారు. సమస్యల పరిష్కారానికి మంత్రులు పలు సూచనలు సలహాలు చేశారన్నారు. నియోజకవర్గాల సమస్యలపై ఇలా సమీక్ష సమావేశాలు నిర్వహించడం మంచి పరిణామం కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వంలో అందరితో కలిసి ముందుకు వెళతామని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ స్పష్టం చేశారు.

**పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ...**

. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరం పని చేస్తున్నామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి రివ్యూ సమావేశాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. జిల్లా అభివృద్ధితో పాటుగా పామర్రు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని కుమార్ రాజా ఉద్ఘాటించారు.

ఈ సమీక్ష సమావేశంలో గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం, కమిషనర్ సింహాద్రి మనోహర్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, పలువురు కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# భాధిత కుటుంబాలకు భరోసా సిఎం రిలీఫ్ ఫండ్ : ఎమ్మెల్యే జూలకంటి





**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, మే 7:**

భాధిత కుటుంబాలకు భరోసా సీఎం సహాయ నిధి అని మాచర్లశాసనసభ్యులుజూలకంటిబ్రహ్మానందరెడ్డి అన్నారు.

బుధవారం వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రూ. 7 లక్షలు విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆపదలో ఉండి, హాస్పిటల్ బిల్స్ కట్టలేని పేదలకు కూటమి ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని ఆయన చెప్పారు. నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు దాదాపు 300 మందికి రూ. 4 కోట్ల రూపాయల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ నగదు చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఈకార్యక్రమంలో వెల్దుర్తి మండలం కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..

## ఈఎస్ఐ వారికి కూడా వైద్య సేవలు ప్రారంభం : డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి





**జనసముద్రం న్యూస్, మాచర్ల, మే 07.**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని రామ టాకీస్ లైన్లో ఉన్న డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ లో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 200 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈసీజీ, రక్త పరీక్షలు ఈ శిబిరంలో ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిడుగురాళ్ల, మాచర్ల, నరసరావుపేట పట్టణాలలో అంజిరెడ్డి హాస్పిటల్స్ ద్వారా పల్నాడు ప్రాంత ప్రజలే కాక దూర ప్రాంతాలనుండి కూడా వచ్చి వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు. ఇప్పటివరకు ఆరోగ్యశ్రీ,

ఈహెచ్ఎస్, ద్వారా ఉచితంగా ఆరోగ్య సేవలు అందించినట్లు తెలిపారు. ఇప్పటినుండి ఈఎస్ఐ కార్డు ఉన్నవారికి కూడా ఉచితంగా వైద్య సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. దీని ద్వారా అన్ని రకాల ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ నవీన్,డాక్టర్ సాయి,డాక్టర్ భరత్,డాక్టర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా ముగ్గురు బైక్ దొంగలను అరెస్టు చేసిన జన్నారం పోలీసులు

## మరో ఇద్దరు దొంగలు ఒకరు జైల్లో మరొకరు పరారీలో ఉన్నట్లు తెలిపిన పోలీసులు

**ఖానాపూర్ నియోజకవర్గం,**
**జనసముద్రం న్యూస్ మే08:**

మార్చి 05 న కంచర్ల నరేష్ అనే వ్యక్తి, పోతారం గ్రామం, సారంగపూర్ మండలం, జగిత్యాల జిల్లా అనునతడు టీ త్రాగడానికి ఉడిపి హోటల్ లోపలికి వెళ్ళి టి తాగి తిరిగి వచ్చి చూడగా అతని ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిల్ ను ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించుకొని సారి పోయారని, మార్చ్ తేది 8న ఫిర్యాదు చేయగా, జన్నారం ఎస్సై రాజవర్ధన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని, మంచిర్యాల డిసిపి ఎగ్గిడి భాస్కర్, మంచిర్యాల ఏసీపి, లక్షెట్టిపేట సిఐ లతో జన్నారం పోలీస్ స్టేషన్లో మండల విలేకరుల ప్రెస్ మీట్ లో మాట్లాడారు. పోలీసుల కథనం ప్రకారం దర్యాప్తులో భాగంగా జన్నారం ఎస్ఐ రాజవర్ధన్ పోలీస్ సిబ్బందితో బుధవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా, దొంగతనానికి గురైన ఫ్యాషన్ ప్రొ మోటార్ సైకిల్ పై బత్తుల పరమేశ, మంచిర్యాల నందు దొంగిలించిన హీరో హోండా స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ వంకల సదేశ్ అనువారిని పట్టుకొని విచారించగా, పైన తెలిపిన ఇద్దరు సంపంగి, కొట్టి బానేష్ అనువారితో కలిసి ఒక మూటగా ఏర్పడి జగిత్యాల, బెల్లంపల్లి, మంచిర్యాల, జన్నారం, ఇతర ప్రాంతాలలో ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడి దాదాపు (12) ద్విరక్ష వాహనాలను





దొంగిలించినారని తెలిపినారని జన్నారం పోలీసులు తెలిపారు. పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులను బత్తుల పరమేశ్ మల్లాపూర్ గ్రామం, దస్తూరాబాద్ మండలం, నిర్మల్ జిల్లా, వంకల సదేశ్ మల్లాపూర్ గ్రామం, దస్తూరాబాద్ మండలం, నిర్మల్ జిల్లా, బావుడియా హరికృష్ణ కలమడుగు గ్రామం. జన్నారం మండలం, మంచిర్యాల జిల్లా, ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయబడినారు అని తెలిపారు. పరారీలో ఉన్న ఇద్దరు నిందితుడు సంపంగి రమేష్ మురిమడుగు గ్రామం. జన్నారం మండలం, మంచిర్యాల జిల్లా, నిందితుడు జైలు శిక్ష అనుభవిస్తున్నారు. కొట్టి బానేష్ మల్లాపూర్ గ్రామం, దస్తురాబాద్ మండలం, నిర్మల్ జిల్లా, ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. తనిఖీ లో జన్నారం పోలీసువారు పట్టుకున్న వాహనాలు- 12 వాటి పేర్లు ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిళ్ళు 5, హోండా షైన్ మోటార్ సైకిళ్ళు 2, స్పెండర్ ప్లస్ మోటార్ సైకిళ్ళు 2, ఫ్యాషన్ ప్లస్ మోటార్ సైకిళ్ళు 1, హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిళ్ళు 1, టీవీఎస్ స్టార్ స్పోర్ట్స్ మోటార్ సైకిళ్ళు-1, లను పోలీసువారు అరెస్ట్ అయిన నేరస్తుల నుండి మొత్తం 12 మోటార్ సైకిళ్ళు దాదాపు 3 లక్షల 60 వేలు విలువ స్వాధీనం చేసుకోవడం జరిగిందని పోలీసులు తెలిపారు. అ నిందితులను సిఐ లక్సెట్టిపేట్ ఏ నరేందర్ ఆధ్వర్యంలో పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన, జన్నారం ఎస్సై రాజవర్ధన్, హెడ్ కానిస్టేబుల్ బి తుకారాం, ఎండి గౌస్, పోలీస్ కానిస్టేబుల్ సురేష్, ఎల్ వెంకటేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిసి, ఎసిపి, లక్షిటిపేట్ సిఐ, జన్నారం ఎస్ఐ, పోలీసులు, పాల్గొన్నారు.

# ఈనెల (మే) 19 నుంచి ఆల్ ఇండియా వాలీబాల్ పోటీలు

## ముఖ్య అతిథిగా పాల్గొననున్న ఎమ్మెల్యే జూలకంటి



**జనసముద్రం న్యూస్, వెల్దుర్తి, మే 07:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం, శిరిగిరిపాడులో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయ స్వామి వారి జయంతి సందర్భంగా, మే 19 నుంచి 22 వరకు జాతీయ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్నిర్వహిస్తున్నట్లు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి వెల్లడించారు. బుధవారం వెల్దుర్తి క్యాంపుఎయ కార్యాలయంలో టోర్నమెంట్ కి సంబంధించిన పోస్టర్స్ ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని ఆయన వివరించారు. జాతీయ స్థాయిలో మహిళా, పురుషుల విభాగంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కళ్ళం రామాంజనేయరెడ్డి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
తాజా వార్తలకోసం మా వెబ్‌సైట్ మరియు
యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి
మరియు సబ్‌స్క్రైబ్ చేసుకోండి
94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram